ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 4343

జయంతిలో జయము తథ్యము — పునఃప్రారంభం 29-5-71
బోధన తరగతులు :
పి.యు.సి మెట్రిక్. ఇంటర్. 10వ తరగతి. కోరుకొంద. మెడికల్. ప్రవేశ పరీక్షలు. రెమెడియల్. హాస్టల్సు గలవు.
జయంతి ట్యూటోరియల్ కాలేజి
7వ లైను, అరండల్ పేట — గుంటూరు-2. ఫోన్ : 21907
మేనేజరు : వెల్నాటి బుల్లయ్యచౌదరి, B.Sc.
ప్రిన్సిపాల్ : జె.వి. రెడ్డి, B.A B.Ed

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 121726

విద్య ! విషయం !! విజ్ఞానం !!!
పూర్ణా ట్యుటోరియల్ కాలేజ్
లక్ష్మీపురం : గుంటూరు-2.
1. వ తరగతి నుండి మెట్రిక్ వరకు శిక్షణ. హాస్టల్సు, ఆటస్థలములు కలవు!
X క్లాసు ప్రత్యేక శిక్షణ
జూన్ 3 నుండి ప్రారంభము
జూన్ 24 నుండి క్లాసులు
ప్రిన్సిపాల్ :- జి. పూర్ణచంద్రరావు M.A., LL.B., B.Ed.

సంపుటి 11 :: సంచిక 332 | విజయవాడ, జూన్ 5, 1971 శనివారం | 6 పేజీలు 15 పైసలు

పశ్చిమ బెంగాల్‌లో వివిధ ప్రాంతాలకు శరణార్థుల వలస

రాష్ట్ర ప్రభుత్వం తీవ్రాందోళన వ్యక్తపరచినట్టు లోకసభలో రక్షణ మంత్రి వెల్లడి

(శ్రీ) అజయ్‌ముఖర్జీ రాజీనామా బెదరింపు విషయం తెలియదని వివరణ

నేడే ప్రధాని శ్రీమతి గాంధి కలకత్తా పయనం

న్యూఢిల్లీ, జూన్ 4—

బంగ్లాదేశ్ శరణార్థులు పశ్చిమ బెంగాల్‌లో అన్ని ప్రాంతాలకు వలసవెళ్ళి స్థానిక ప్రజలలో కలసిపోవడంపట్ల పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనను వ్యక్తపరచిందని రక్షణ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోకసభలో వెల్లడించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న కలకత్తాలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితోను, ఇతర మంత్రులతోను సంప్రతింపులు జరిపారు. బంగ్లాదేశ్ శరణార్థుల వ్యవహారాలను కేంద్రం స్వీకరించకపోతే తాను రాజీనామా చేయగలనని శ్రీ అజయ్‌ముఖర్జీ బెదరించిన విషయం తనకు తెలియదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కళ్యాణసుందరం అడిగిన ప్రశ్నకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ జవాబుచెబుతూ, శరణార్థులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్ శరణార్థులలో కొందరు దమ్‌దమ్ వరకు వచ్చారని, కలకత్తా నగరంలో ప్రవేశించడానికి కొందరు ప్రయత్నించారని రక్షణ మంత్రి అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులు స్థానిక ప్రజలతో కలసిపోతే శాంతి భద్రతల పరిరక్షణ పెద్ద సమస్య కావచ్చునని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులను శిబిరాలలో వుంచాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అభిలషిస్తున్నదని అన్నారు.

శరణార్థుల విషయంలో కేంద్రప్రభుత్వం తన బాధ్యతను విస్మరించజాలదని ఆయన అన్నారు.

శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ మాట్లాడుతూ, పరిస్థితి విషమించినట్టు కన్పిస్తున్నదని, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ పరిస్థితిని అదుపులో పెట్టేస్థితిలో లేనట్టు కన్పిస్తున్నదని అన్నారు.

ప్రధాని కలకత్తా పయనం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు కలకత్తా వెడుతున్నారని, మొత్తం పరిస్థితిని ప్రధాని పరిశీలించగలరని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ అన్నారు. సభ్యులు కోరిన సమాచారాన్ని ప్రభుత్వం సేకరించగలదని మంత్రి హామీ నిచ్చారు.

బంగ్లాదేశ్ శరణార్థులకు వైద్యసహాయం

బంగ్లాదేశ్ శరణార్థులకు వైద్య సహాయం అందజేయడంలో ఎట్టి లోపం వుండదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోకసభలో తెలిపారు.

నేడు లోకసభలో కొందరు సభ్యులు బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాలలో కలరా వ్యాధి ప్రబలం గురించి ప్రస్తావించారు.

తాను కలకత్తాలోని అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, అవసరమైన మందులను పంపడం జరిగిందని ఆయన అన్నారు.

శరణార్థులు హెచ్చుసంఖ్యలో వస్తున్నారని, ఒకదశలో వారికి ఏదైనా ఇవ్వడం కూడా సాధ్యపడదుపోవచ్చునని. పరిస్థితి తీవ్రరూపం ధరించిందని ఆయన అన్నారు.

కలకత్తాకు చెందిన 1,000 సైరెన్ పిసాలను పంపినట్టు మంత్రి వెల్లడించారు.

కొందరు శరణార్థులు కొన్ని రోజులుగా ఆహారంలేకుండా ఇండియాకు వస్తున్నారని, వారు ఇక్కడకు రావడంతోనే చచ్చిపోతున్నారని మంత్రి అన్నారు.

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ సమర్‌గుహ మాట్లాడుతూ ప్రభుత్వం తగిన చర్యలు గైకొనడంలేదని విమర్శించారు కలరావలన 5000 మంది బంగ్లాదేశ్ శరణార్థులు మరణించారని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో అయిదు జిల్లాలలో కలరా వ్యాధి ప్రబలినట్టు శ్రీ సమర్‌గుహ ఆరోపించారు.



న్యూఢిల్లీలో పెరూ రాయబారి డాక్టర్ రెనీ హూపర్‌లోపెజ్ రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి తన నియామక పత్రాలను సమర్పిస్తున్నప్పటి ఫొటో

రాష్ట్రంలో ఎన్.జి.ఓ.ల సమ్మె కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4—ప్రభుత్వోద్యోగుల సమ్మె పరిష్కారానికి ప్రయత్నాలలో ప్రతిష్టంభన ఇంకా తొలగక పోవడంతో ఉద్యోగుల విరవధిక సమ్మె నేడు 56వ రోజులో ప్రవేశించింది.

ఉద్యోగుల సంయుక్త మండలి ఇక్కడ సమావేశమౌతున్నది. ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ.ల కార్యవర్గం పన్న విజయవాడలో సమావేశమై రూపొందించిన ప్రతిపాదనలను ఈ సమావేశం పరిశీలిస్తుంది.

ఎస్.ఎస్.సి., హెచ్.ఎస్.సి. పరీక్షలు

17 వ తేదీన ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4—ఆంధ్రప్రాంతంలోని ఎస్.ఎస్.సి. ఎస్.ఎస్.ఎల్.సి., తెలంగాణా హెచ్.ఎస్.సి.,ఎం.సి.హెచ్.ఎస్. పరీక్షలను 17 వ తేదీనుంచి జరపడానికి నిర్ణయించినట్టు ఇక్కడ అధికార రీత్యా తెలియజేశారు.

ఈ పరీక్షలను లోగడవాయిదా వేశారు.

రాజ్యసభనుంచి రాజ్‌నారాయణ్ వాకౌట్

న్యూఢిల్లీ, జూన్ 4 — సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ నేడు రాజ్యసభనుంచి వాకౌట్ చేశారు.

"మంత్రిపదవికి శ్రీతిమ్మారెడ్డి రాజీనామా చేయాలి"

ఎరువుల కుంభకోణంపై దర్యాప్తు దృష్ట్యా రాజ్యసభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, జూన్ 4—

రాష్ట్రంలో ఎరువుల అమ్మకంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర నేర పరిశోధక శాఖ దర్యాప్తు జరుపుతున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి మంత్రి పదవిలో కొనసాగడంలోగల ఔచిత్యాన్ని పలువురు సభ్యులు నేడు రాజ్యసభలో ప్రశ్నించారు.

న్యాయం, నైతిక విలువల ప్రయోజనాల దృష్ట్యా ఆయన రాజీనామా ఇవ్వాలని వారు కోరారు.

శ్రీ రెడ్డి రాజీనామా ఇవ్వాలన్న కోర్కెను దాదాపు అందరూ ఏకగ్రీవంగా వెలిబుచ్చారు. కేంద్ర నేరపరిశోధకశాఖ జరుపుతున్న దర్యాప్తులో అవ్యాయం జరగడంపట్ల సభ్యులు తమ అసంతృప్తి వెలిబుచ్చారు. దర్యాప్తు నెమ్మదిగా జరపమని ఆ శాఖను కోరినట్టు కొందరు భావించారు.

దర్యాప్తును త్వరితం చేయమని కేంద్ర నేర పరిశోధక శాఖను ప్రభుత్వం కోరుతుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చెప్పారు. రవాణా ఛార్జీల క్రింద అక్రమ చెల్లింపులు జరిగిన దానికి ఈ కేసు సంబంధించినదని మంత్రి చేసిన ఉత్తరువుల పరిశీలించగా ఈ ఆరోపణలలో కొన్నింటిని చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

శ్రీ రెడ్డి తమ పదవికి రాజీనామా చేయాలని శ్రీయుతులు ఎం. కె. మొహంతా, ఎన్. జి. గోరే, ఎం. వి. భద్రం, టూపేషగుప్తా కోరారు. ఆ యన పై చర్య తీసుకోవాలని శ్రీ ఎ. జి. కులకర్ణి కోరారు.

న్యాయప్రయోజనాల దృష్ట్యా శ్రీ రెడ్డిని పదవిలో కొనసాగనివ్వకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రిని కేంద్రం ఆదేశించాలని శ్రీ మొహంతా, శ్రీ భద్రం కోరగా, విచారణ సక్రమంగా జరగడానికి శ్రీ రెడ్డి రాజీనామా చేయాలని శ్రీ గుప్తా కోరారు.

శ్రీ రెడ్డికి వలుకుబడి ఉండడంవల్ల, సక్రమ విచారణ సాధ్యంకాదని శ్రీ గుప్తా భావించారు.

ఈ విషయంలో కేంద్రం విరంతరంగా వ్యవహరించలేదని వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే చెప్పారు.

రాష్ట్రీ లెజిస్లేటర్ పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ నివేదిక ననుసరించి ఈ కేసు ఉత్పన్నమైనదని మంత్రి గుర్తు చేశారు.

ఈ కేసు విషయంలో కేంద్ర నేర పరిశోధక శాఖ దర్యాప్తును ఉత్తరప్రదేశ్ ఇచ్చేముందు, రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు కోరిందని కూడా శ్రీ షిండే చెప్పారు.

లోకసభలో డిప్యూటీ స్పీకర్ జీతం హెచ్చింపు

లోకసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 4—లోకసభ డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ వేతనాలను వెలకు రెండువేల నుంచి 2250 రూపాయలకు పెంచనున్నారు.

ఈ మేరకు ఒక బిల్లును పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు లోకసభలో ప్రతిపాదించారు.

దీనితో పార్లమెంటు ఉభయసభల డిప్యూటీ స్పీకర్ వైస్-చైర్మన్‌ల జీతాలు స్టేట్ మంత్రుల జీతాలస్థాయికి తీసుకొచ్చారు.

ఇదిగాకుండా అధికార కార్యక్రమాలను నిర్వహణకు ఆదనంగా నెలకు 250 రూపాయల భత్యం ఇస్తారు.

"బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిష్కారం సమస్య లేదు"

ఢిల్లీలో అవామీలీగ్ నాయకుల ఉద్ఘాటన

తమ పోరాటంలో విజయం తథ్యమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 4—

బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిష్కారానికి అవకాశంలేదని బంగ్లాదేశ్ నాయకుడు అమిరుల్ ఇస్లామి నేడిక్కడ స్పష్టం చేశారు.

స్థానిక ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రశ్నలకు సమాధానమిస్తూ సైనికబలంద్వారా మాత్రమే ఒప్పందం సాధ్యమని ఆయన అన్నారు.

బంగ్లాబంధు ముజిబుర్ రహ్మాన్‌కు బంగ్లాదేశ్ ప్రజలకు పూర్తి మద్దతు కలదని, అందుపల్ల గెరిల్లా యుద్ధంద్వారా ఆయన విజయం సాధింపగలరని ఇస్లామి చెప్పారు.

వచ్చేవి ప్రారంభమైనతరువాత బంగ్లాదేశ్‌లో ఎక్కువ ప్రాంతాలు జయమయం కాగలవని, అందుపల్ల సైనిక కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరగడానికి అవకాశం లేదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో ఎట్టి పరిష్కారం కుదుర్చుకొనాలన్న అక్కడ నివసించే ప్రజల నైతిక న్యాయ హక్కులను పరిగణనలోకి తీసుకొనాలని ఆయన అన్నారు.

ప్రెస్ క్లబ్ వారు నేటి మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సభకు శ్రీ ఇస్లామితోపాటు శ్రీ పణి ముజుందార్, హుస్సేన్‌లు కూడా హాజరైనారు.

కేవలం సైనిక పరిష్కారం కాని, రాజకీయ పరిష్కారంకాని సాధ్యంకాదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో విమోచన సమరం షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు చెందిన అవామీలీగ్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని ఆయన అన్నారు.

పోరాటంలో విజయావకాశాలు గురించి ప్రశ్నించగా "విజయం సాధింపగలమని గట్టిగా విశ్వసిస్తున్నాము. అది మనుగడ కోసం జరుగుతున్న పోరాటం. పోరాటం మేము కొనాలని కోరుకున్నది కాదు. పశ్చిమ పాకిస్తాన్ సైనిక పాలకులు ఆ పోరాటాన్ని మాపై రుద్దారు" అని ఇస్లామి అన్నారు.

అంతకుముందు శ్రీ ముజుందార్ భారత ఉపఖండం చీలినప్పటినుంచి ఇప్పటివరకు జరిగిన సంఘటనలను వివరించారు.

బంగ్లాదేశ్‌లో జరిగిన సంఘటనలు చాలా దారుణమైనవని, వాటిని చెప్పడం కూడా కష్టమని ఆయన అన్నారు.

జనరల్ యాహ్యాఖాన్ నదీర్‌షావారుజిడిదని, ఆయన స్వస్థం బందిపోటు ముఠాతోను గూండాలతో కూడినదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని మిత్ర దేశాలు గుర్తించాలని ఆయన పునరుద్ఘాటించారు.

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య పోరాటం కొనసాగిందానికి మిత్ర దేశాలు ఆయుధ సహాయం చేయాలని కూడా ఆయన అన్నారు.

బెంగుళూరు, మైసూరుల మధ్య 140 కిలోమీటర్ల పొడవునగల మీటర్‌గేజ్ రైల్వే లైన్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చాలని మైసూరు వాణిజ్య, పారిశ్రామిక మండలి కోరింది

ఇండియాకు అమెరికా విమానాల సరఫరా

బంగ్లా శరణార్థులను సరిహద్దులనుంచి ఇతర ప్రాంతాలకు తరలించడానికి తోడ్పాటు

వాషింగ్టన్, జూన్ 4—

త్రిపురలో వున్న అయిదులక్షల మంది బంగ్లా కాందిశీకులలో కొంతమందిని ఇతర ప్రాంతాలకు తరలించే నిమిత్తం అమెరికా నాలుగు పెద్ద సైనిక రవాణా విమానాలను సరఫరా చేస్తుందని విదేశాంగశాఖవారు చెప్పారు.

భారత దేశంలోని తూర్పు బెంగాల్ శరణార్థుల పోషణ విషయంలో అమెరికా బహుళ రాజ్యసమితిద్వారా మరింత ఎక్కువగా సహాయం అందజేస్తుందని విదేశాంగ శాఖ ప్రతినిధి చార్లెస్ బ్రే చెప్పారు.

వచ్చే మూడు నెలల కాలంలో శరణార్థుల పోషణకు అవసరమని అంచనా వేసిన మొత్తం వ్యయంలో సగం, దాదాపు 11,25 కోట్ల రూపాయల మేరకు అమెరికా సహాయంచేస్తుందని ఆయన చెప్పారు.

భారత ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు విమానాల సమ్మెలు జరుగుతున్నదని ఈ విమానాల శరణార్థులను సరిహద్దుల నుంచి ఇతర స్థలాలకు చేర్చడానికి ఇండియా ప్రభుత్వం వినియోగిస్తుందని ఆయన చెప్పారు.

త్రిపుర జనాభా 15 లక్షలయితే, కాందిశీకులు అయిదు లక్షలున్నారని, అందువల్ల త్రిపుర ప్రభుత్వానికి భారం ఎక్కువయిందని ఆయన అన్నారు.

తుపాను బాధితుల సహాయక చర్యల నిమిత్తం అమెరికా పంపిన ఎడవను సైనికులు వుపయోగిస్తున్నట్టున్న ఫొటో గురించి అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్‌ను వివరాలు అడిగినట్టు ఆయన చెప్పారు.

తూర్పు బెంగాల్ శరణార్థుల నిమిత్తం క్యాథలిక్స్ సహాయ సేవా సంస్థ 60 వేల డోసుల కలరా వాక్సిన్ పంపించిందని న్యూయార్క్‌లో ప్రకటించారు.

శ్రీ జయప్రకాశ్ వివరణ

లండన్, జూన్ 4— రెండు భయాల వల్ల పశ్చిమదేశాలు పాకిస్తాన్‌కు ఆర్థికసహాయం నిలిపివేయలేక పోతున్నాయని, తాము లోగడ ఇచ్చిన అప్పులు తిరిగి రావన్న భయం, పాకిస్తాన్ చైనాను సహాయం కోరుతుందన్న భయం పాశ్చాత్య దేశాలకు వున్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

బంగ్లాదేశ్ సమస్య గురించి ప్రపంచ దేశాలకు వివరించే నిమిత్తం ప్రపంచ పర్యటనచేస్తూ, కయిరో, రోమ్, బెల్‌గ్రేడ్, మాస్కో, హెల్సింకి దాన్, పారిస్ సందర్శించిన అనంతరం నిన్న ఇక్కడకు వచ్చారు.

తాను ఇంతవరకు పర్యటించిన దేశాల నాయకులతో చర్చలు సంతృప్తికరంగా సాగినవని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు.

నేపాల్ సహాయం

కట్మాండూ, జూన్ 4 తూర్పు బెంగాల్ శరణార్థుల సహాయక చర్యల నిమిత్తం

(మిగతా 3 వ పేజీలో)

షేక్ అబ్దుల్లాపై నిషేధపు టుత్తర్వులు

తొలగించాలని తాను కోరలేదని లోకసభలో పి. ఎస్. పి. సభ్యుని ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 4— షేక్ అబ్దుల్లా,ప్రవే ఆయన అనుయాయులు ఇద్దరు కాశ్మీర్‌లో శింతకుండా నిషేధిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించు కొనవలసిందిగా కోరుతూ ప్రధానికి వ్రాసిన లేఖపై సంతకాలు చేసిన ఎం. పి. లలో తాను లేనని ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ మధూదండావతే నేడు లోకసభలో చెప్పారు.

ఆ లేఖపై తాను సంతకం చేసినట్టు కొన్ని పత్రికలలో చూశానని. తాను ఆ లేఖపై సంతకం చేయలేదని శ్రీ దండవతే స్పష్టంచేశారు.

ఈ సమస్య సభలో జరగలేదు కాబట్టి ఈ సమస్యకు శ్రీ దండావతే సభలో లేవనెత్తడానికి జనసంఘ్ నాయకుడు శ్రీ వాజ్‌పాయ్, మరి కొంతమంది సభ్యులు అభ్యంతరం తెలిపారు.

మల్‌హోత్రాకు బెయిల్ నిరాకరణ

ఢిల్లీ స్టేట్‌బ్యాంకి ప్రధాన కోశాధికారి

న్యూఢిల్లీ, జూన్ 4— అరవై లక్షల రూపాయల మోసం కేసులో చిక్కుకొన్న ఢిల్లీ స్టేట్‌బ్యాంకి ప్రధాన కోశాధికారి శ్రీ పి. పి. మల్‌హోత్రా న్యూఢిల్లీ జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ కర్కరా నేడు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించారు.

ప్రభుత్వ నిధులపట్ల నమ్మకద్రోహంగా ప్రవర్తించినందుకు భారత శిక్షాస్మృతిలోని 409 వ సెక్షన్ క్రింద శ్రీ మల్‌హోత్రాను పోలీసులు అరెస్టు చేశారు. అయితే మారు పేర్లతో మోసంచేశాడన్న ఆరోపణపై ఆర్. ఎస్. నగర్ వాలాకు శిక్ష విధించిన తరువాత మల్‌హోత్రా పోలీసులు కేసుపెట్టారు.

సి ఆర్. పి సి. 497 వ సెక్షన్ ప్రకారం బెయిల్ కోసం పెట్టిన దరఖాస్తును మేజిస్ట్రేట్ తిరస్కరిస్తూ బెయిల్ మంజూరు చేయడానికి సమర్థనీయమైన కారణాలు న్యాయవాది చెప్పలేదని శ్రీ కర్కారా అన్నారు.

రాకూర్ హరిప్రసాద్ బెయిల్ దరఖాస్తు

నిర్ణయం వాయిదా

హైదరాబాద్, జూన్ 4—ఆంధ్రప్రదేశ్ సంక్షేమశాఖ మాజీ గౌరవ కార్యదర్శి రాకూర్ హరిప్రసాద్ పెట్టుకున్న బెయిల్ దరఖాస్తుపై హైదరాబాద్ అరవ నగర మేజిస్ట్రేటి నేడు నిర్ణయాన్ని వాయిదా వేశారు.

మోసం, లెక్కల కుంభకోణం, ప్రోన్నోట్ మున్నగు నేరాలను ఆయనపై రాష్ట్ర పోలీసులు మోపారు.

పదిహేడు రోజులపాటు హరిప్రసాద్‌ను రిమాండ్‌లో వుంచుతున్నట్టు మేజిస్ట్రేట్ నిన్న ప్రకటించారు.

ఉద్యోగుల సాంఘిక భద్రతకు పథకాలు

విలీనంచేయడానికి ప్రభుత్వం సంకల్పం

న్యూఢిల్లీ, జూన్ 4— సాంఘిక భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన పథకాలన్నింటిని విలీనంచేసే విషయమై కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ సంగతి ఇ.ఎస్.ఐ. డైరెక్టర్‌జనరల్ శ్రీ టి. సి. పూరి నేడిక్కడ ప్రకటించారు.

భారత ఇంజనీరింగ్ సంస్థ "సాంఘిక భద్రత"పై నిర్వహించిన గోష్ఠిని ప్రారంభిస్తూ అలా అన్నారు.

మా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిటర్‌గా వుండి మీ జీవితముపై జీవితభీమా సౌకర్యము పొందండి

18 నుంచి 49 సంవత్సరాల వయస్సు గ్రూపులోని సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంట్ కలిగినవారికి జీవితభీమా సౌకర్యము కలుగచేసే

ఇన్సూరెన్స్ లింక్డ్ సేవింగ్స్‌బ్యాంక్ డిపాజిట్స్-లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో కలసి కొత్త పథకము ప్రవేశపెడుతున్నట్లు సిండికేటు బ్యాంకు సంతోషపూర్వకంగా తెలియపరుస్తున్నది. ఏ బ్యాంకు అయినా యిటువంటి పథకం ప్రవేశపెట్టడాని కిదే మొదలు.

ప్రీమియం చెల్లింపు లేదు (ప్రీమియం బ్యాంకు భరిస్తుంది) అదనపు ఖర్చు లేదు. వైద్యపరీక్ష లేదు. ఇప్పుడున్న వడ్డీరేటు పొందుతారు. మీరు చేయవలసినదల్లా ఇన్సూరెన్స్ లింక్డ్ సేవింగ్స్‌బ్యాంకు అక్కౌంట్ తెరుచుటయే. గ్రామీణ ప్రాంతాలలో అయితే కనీసం రు. 500/-లు మరి యితర ప్రాంతాలలో అయితే రు. 1000/- లు బాలెన్సు ఉండేవిధంగా చూచుకోవాలి. మీరు 18 నుంచి 40 సంవత్సరాల గ్రూపు వారైతే రు. 10,000/- లకు మించనంతా లోగడ అన్న సంవత్సరానికి మీ అక్కౌంటులో వున్న నగదు నిలువ మొత్తానికి రెట్టింపు మేరకు భీమారక్షణ లభిస్తుంది. 41 నుంచి 49సంవత్సరాల గ్రూపులో వారైతే రు.5,000/- గరిష్ట మొత్తానికి లోబడి నగదు బాలెన్సుకు రక్షణ లభిస్తుంది.

18 నుంచి 49 సంవత్సరాల వయస్సు గ్రూపులోని సంపాదనపరులైన స్త్రీలుకూడా ఈ పథకము క్రింద అక్కౌంట్లు తెరుచుకొనుటకు అర్హులై వున్నారు.

సిండికేట్ బ్యాంక్

హెడ్ ఆఫీసు : మణిపాల్ (మైసూరు రాష్ట్రం)

బ్రాంచీలు: 490కు పైగా గలవు

కె. కె. పాయ
చైర్మన్ & డిరెక్టర్

"బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయం తథ్యమని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4—

బంగ్లాదేశ్ శరణార్థులకు పశ్చిమ బెంగాల్‌లో అన్ని ప్రాంతాలకు వలసవెళ్ళి స్థానిక ప్రజలలో కలసిపోవడంపట్ల పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనను వ్యక్తపరచిందని రక్షణ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోకసభలో వెల్లడించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న కలకత్తాలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితోను, ఇతర మంత్రులతోను సంప్రతింపులు జరిపారు. బంగ్లాదేశ్ శరణార్థుల వ్యవహారాలను కేంద్రం స్వీకరించకపోతే తాను రాజీనామా చేయగలనని శ్రీ అజయ్‌ముఖర్జీ బెదరించిన విషయం తనకు తెలియదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కళ్యాణసుందరం అడిగిన ప్రశ్నకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ జవాబుచెబుతూ, శరణార్థులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్ శరణార్థులలో కొందరు దమ్‌దమ్ వరకు వచ్చారని, కలకత్తా నగరంలో ప్రవేశించడానికి కొందరు ప్రయత్నించారని రక్షణ మంత్రి అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులు స్థానిక ప్రజలతో కలసిపోతే శాంతి భద్రతల పరిరక్షణ పెద్ద సమస్య కావచ్చునని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులను శిబిరాలలో వుంచాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అభిలషిస్తున్నదని అన్నారు.

శరణార్థుల విషయంలో కేంద్రప్రభుత్వం తన బాధ్యతను విస్మరించజాలదని ఆయన అన్నారు.

శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ మాట్లాడుతూ, పరిస్థితి విషమించినట్టు కన్పిస్తున్నదని, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ పరిస్థితిని అదుపులో పెట్టేస్థితిలో లేనట్టు కన్పిస్తున్నదని అన్నారు.

ప్రధాని కలకత్తా పయనం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు కలకత్తా వెడుతున్నారని, మొత్తం పరిస్థితిని ప్రధాని పరిశీలించగలరని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ అన్నారు. సభ్యులు కోరిన సమాచారాన్ని ప్రభుత్వం సేకరించగలదని మంత్రి హామీ నిచ్చారు.

బంగ్లాదేశ్ శరణార్థులకు వైద్యసహాయం

బంగ్లాదేశ్ శరణార్థులకు వైద్య సహాయం అందజేయడంలో ఎట్టి లోపం వుండదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోకసభలో తెలిపారు.

నేడు లోకసభలో కొందరు సభ్యులు బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాలలో కలరా వ్యాధి ప్రబలం గురించి ప్రస్తావించారు.

తాను కలకత్తాలోని అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, అవసరమైన మందులను పంపడం జరిగిందని ఆయన అన్నారు.

శరణార్థులు హెచ్చుసంఖ్యలో వస్తున్నారని. ఒకదశలో వారికి ఏదైనా ఇవ్వడం కూడా సాధ్యపడదుపోవచ్చునని. పరిస్థితి తీవ్రరూపం ధరించిందని ఆయన అన్నారు.

కలకత్తాకు చెందిన 1,000 సైరెన్ పిసాలను పంపినట్టు మంత్రి వెల్లడించారు.

కొందరు శరణార్థులు కొన్ని రోజులుగా ఆహారంలేకుండా ఇండియాకు వస్తున్నారని, వారు ఇక్కడకు రావడంతోనే చచ్చిపోతున్నారని మంత్రి అన్నారు.

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ సమర్‌గుహ మాట్లాడుతూ ప్రభుత్వం తగిన చర్యలు గైకొనడంలేదని విమర్శించారు కలరావలన 5000 మంది బంగ్లాదేశ్ శరణార్థులు మరణించారని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో అయిదు జిల్లాలలో కలరా వ్యాధి ప్రబలినట్టు శ్రీ సమర్‌గుహ ఆరోపించారు.

అఖిలభారత అత్యుత్తమ
అమాయకురాలు
దర్శకత్వం D.మధుసూదనరావు B.A. నిర్మాత V.మధుసూదనరావు
ప్రేమానురాగాలు
రాగానుబంధాలు
సమ్మిళితమయిన
మధురసంస్కృతం!
తప్పక చూడండి!
అశ్వత్థామా ఫిల్మ్స్
NVKR
Geetha

1971 జూన్ 5 శనివారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి
ద్వాదశి రా॥ 3_58 చిత్త ఉ॥ 11_21
వర్జ్యం: సా॥ 5_26 నుంచి 8_10 వరకు

* * *

1971 జూన్ 6 ఆదివారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి
త్రయోదశి తె॥ 5_02 స్వాతి ఉ॥ 1_24
వర్జ్యం రా॥ 8_21 నుంచి 10_03 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

"మాయని మచ్చ"

తూర్పు బెంగాల్ పరిస్థితిపై ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఇంతకుముందు ఒకటి రెండు సార్లు తన అభిప్రాయాలను వ్యక్తంచేయక పోలేదుగాని, మొన్న ఆయన చేసిన ఒక ప్రకటన మరింత విస్పష్టంగా వున్నది.

మానవ చరిత్రలో అత్యంత విషాదకరమన్నివేశాలలో ఒకటిగా ఆయన తూర్పు బెంగాల్ ఉదంతాన్ని వర్ణించారు మానవేతిహాసానికి మాయని మచ్చగా కూడా దాన్ని ఆయన వర్ణించారు.

దాదాపు బాధ్యతారహితమని చెప్పదగిన పూర్వపువైఖరిని ఇప్పటికైనా విడనాడి ఉథాంట్ ఇంత ఖండితంగా తన భావాలను వెల్లడించడం హర్షించదగు విషయం. ఆయన ఇదివరకే—తూర్పు బెంగాల్ సంఘటనలు ప్రారంభమైన తొలిరోజులలోనే—ఇట్టి ప్రకటన చేసి వుంటే అగ్రరాజ్యాలు, తదితర దేశాలు తమ వైఖరిని నిర్ణయించుకొనడానికి అది బోధకారి అయివుండేదేమో.

దురదృష్టవశాత్తు అగ్రరాజ్యాల వైఖరి ఇప్పటికీ సందిగ్ధంగానే వున్నది. తూర్పు బెంగాల్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అవి ఇప్పటికీ పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారంగానే పరిగణిస్తున్నాయి నిజానికి ప్రధాని ఇందిరా గాంధి చెప్పినట్టు అంతర్జాతీయ సమస్యగా పరిగణింపబడవలసిన తూర్పు బెంగాల్ ఉదంతం పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారంగా కూడా కాక, ఇండియా ఆంతరంగిక వ్యవహారంగా పరిణమించింది.

సైనికంగా పాకిస్తాన్‌ది పైచేయి అయినప్పటికి, తూర్పు బెంగాల్‌లో ప్రజలు ఇప్పటికీ సైన్యాన్ని గెరిల్లా పద్ధతులలో ప్రతిఘటిస్తూనే వున్నారు. వారి ప్రతిఘటన కొనసాగుతున్నకొద్దీ పాకిస్తాన్ సైన్యం అమానుష హింసాకాండ హెచ్చుతున్నది పాకిస్తాన్ హింసాకాండ కొనసాగుతున్నకొద్దీ లక్షలాది శరణార్థులు ఇండియాకు వలసరావడం జరుగుతున్నది.

ఇప్పటికి నలభై లక్షల మందికి పైగానే తూర్పు బెంగాల్ శరణార్థులు ఇండియా వచ్చారు వీరి సంరక్షణ భారం ఇండియాపై పడింది ఇన్ని లక్షల మందికి సరిహద్దు రాష్ట్రాలలో వసతి, తదితర సౌకర్యాలను కల్పించడం అసంభవం. కనుక, వారిని దేశంలో ఇతర రాష్ట్రాలకు తరలించడం అనివార్యంగా కనిపిస్తున్నది.

రెడ్‌క్రాస్ మొదలైన ప్రపంచ సంస్థలు, అమెరికా, బ్రిటన్ తదితర దేశాలు తూర్పు బెంగాల్ శరణార్థుల సహాయానికి విరాళాలను పంపిస్తున్నమాట నిజమే ఇందుకు వారిని అభినందించవలసిందే కాని, ఈ విధంగా ఎంతకాలం విరాళా లిస్తూపోతారు? ఇందువల్ల అసలు సమస్య పరిష్కారం కాగలదా?

అసలు జరగవలసింది తూర్పు బెంగాల్ శరణార్థులు తిరిగి స్వదేశం వెళ్ళిపోవడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించడం ఇందుకోసం పాకిస్తాన్‌మీద ఒత్తిడి తీసుకు రావలసిన బాధ్యత ప్రపంచ దేశాలపై, ముఖ్యంగా అమెరికావంటి అగ్రరాజ్యాలపై వున్నది

వచ్చే మూడు నెలల వరకు శరణార్థుల నిమిత్తంకానున్న ఖర్చులో సగం భరించడానికి అమెరికా ఆంగీకరించిందని తెలుస్తున్నది. ఇది మెచ్చదగిందేకాని, ఇదే సమయంలో పాకిస్తాన్‌కు అమెరికా ఆర్థికసహాయం యథావిధిగా అందుతూనే వున్నది పాకిస్తాన్‌కు ఇప్పుడు అందగల ప్రతి డాలర్ అది తూర్పు బెంగాల్ మారణహోమాన్ని నిశ్చింతగా కొనసాగించడానికే తోడ్పడుతుంది ఒకప్రక్క తూర్పు బెంగాల్‌నుంచి తరలివచ్చే శరణార్థులకు సహాయంగా విరాళా లివ్వడం, అదే సమయంలో వారిని తరిమివేస్తున్న పాకిస్తాన్ నియంతలకు ఆర్థిక సహాయం చేయడం పరస్పర విరుద్ధ చర్యలు కావా?

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ త్వరలో వివిధ దేశాల ప్రభుత్వాలతో తూర్పు బెంగాల్ ఉదంతం గురించి జరపనున్న చర్చలలో ఈ విషయం కూడా ప్రస్తావనకు రాగలదనే ఆశించవచ్చు. శరణార్థులకు విదేశ సహాయాన్ని సంపాదించడం ముఖ్యమే, అవసరమే. కాని, ఇది ఒకనాటితో తీరిపోగల అవసరం కాదు శరణార్థులు స్వదేశానికి తరలి వెళ్ళనంతకాలం ఈ సమస్య కొనసాగుతుంది. అందుచేత ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగాలి. ఇందుకు వీలుగా తూర్పు బెంగాల్‌లో ప్రజాస్వామిక స్వత్వాలను పునరుద్ధరించే విషయమై పాకిస్తాన్‌పై ఒత్తిడి తేవాలి ఈ విధంగా ఒత్తిడి తీసుకురాగలశక్తి పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేస్తున్న అమెరికా, తదితర దేశాలకు వున్నది. ఈ విషయంలో ఆయా దేశాలు తమ బాధ్యతను గుర్తెరిగేటట్టు శ్రీ స్వర్ణసింగ్ చేయగలిగితేనే ఆయన పర్యటన సార్థకం కాగలదు.

"బంగ్లా శరణార్థుల సమస్య మానవ చరిత్రలో కనీ వినీ ఎరుగనట్టిది"

ఇండియా నిర్వహిస్తున్న కృషికి తోడ్పడాలని ప్రపంచ దేశాలకు ఉథాంట్ తిరిగి విజ్ఞప్తి

న్యూయార్క్, జూన్ 4—

తూర్పు బెంగాల్ సంఘటనలు మానవేతిహాసంలో అత్యంత విషాదకరమైన ఘటనలని, వీటివల్ల మానవజాతి చరిత్రకే పెద్ద మచ్చ ఏర్పడుతున్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

బంగ్లా శరణార్థుల సమస్య ఇంతకుముందు కనీవినీ ఎరుగని స్థాయిలో వున్నదని, ఈ సమస్య పరిష్కారం కృషిలో ఇండియాకు ప్రపంచ దేశాలు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐక్యరాజ్యసమితి విలేకరుల సంఘ తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు జవాబులిస్తూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు.

భారత దేశం చేరిన లక్షలాది పాకిస్తాన్ శరణార్థుల సమస్యను పరిష్కరించే "బృహత్తర యత్నం"లో భారత ప్రభుత్వానికి అంతర్జాతీయ సహాయం అవసరమని ఆయన అన్నారు.

తూర్పు బెంగాల్ ప్రజలకు అంతర్జాతీయ సహాయం అవసరాలను గురించి అందచేసే విమిత్తం ప్రస్తుతం ఇస్లామాబాద్‌లో తమ ప్రతినిధి జరుపుతున్న చర్చల గురించి కూడా ఆయన వివరించారు.

తూర్పుబెంగాల్‌లో సహాయం అవసరమైన ప్రాంతాలకు అంతర్జాతీయ సహాయం కల్పించడం ఈ చర్చల తోడ్పడగలవన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

తూర్పుబెంగాల్ విషాద సంఘటనల వల్ల కొన్నిరోజులుగా మౌనం వహించడం ఎందుకు అన్న ప్రశ్నకు సమాధానమివ్వడానికి ఆయన తిరస్కరించారు.

"బంగ్లాదేశ్‌లో పశ్చిమ పాకిస్తాన్ సైనిక చర్యలవల్ల పది లక్షలమంది మరణించగా, 48 లక్షలమంది ఇండియాకు కొంది శరణులుగా వచ్చారు.

"ఇది ఇండోనేషియా ఘటనలకంటె కూడా తీవ్రతరమైనది. హిట్లరీ దురంతాలను పోలినది. అయినా, ఐక్యరాజ్య సమితి మౌనంగా, నిర్లిప్తంగా వున్నది. ఇట్టి పరిస్థితిలో సమితికి ప్రజల మద్దతు వుంటుందా" అని ఒక విలేకరి ప్రశ్నించారు.

"దీనిపై నేను వ్యాఖ్యానించదలచాను" అని ఉథాంట్ అన్నారు.

తాను పెక్కు సందర్భాలలో బంగ్లా శరణార్థుల సహాయానికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశానని ఆయన చెప్పారు.

తన విజ్ఞప్తి మేరకు పెక్కు దేశాలు ఉదారంగా విరాళాలు ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

కషాలంటేఏమిటో ఎరుగున్న గవర్నర్

న్యూఢిల్లీ, జూన్ 4—ఒకప్పుడు తాను కూడా కాలిబాటలపై పడి బతుకు జీవించిన రోజులు కలవని తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా చెప్పారు.

దాలాకాలం క్రితం జేబులో రెండు రూపాయలతో బొంబాయి వెళ్ళినట్టు ఆయన వివరించారు.

కోడంబాకం-వుడ్దూర్ ప్రాంతంలో జరిగిన ఉత్సవంలో పాల్గొంటూ ప్రస్తుత ఎదిస్థితులలో కాలిబాటలపై జీవించేవారి ఎదిస్థితులు తెలుసునని తమిళనాడు గవర్నర్ అన్నారు.

లాకౌట్‌వల్ల ఎయిర్‌లైన్‌కు 1.24 కొట్ల నష్టం

న్యూఢిల్లీ, జూన్ 4— ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో ఇటీవల లాకౌట్‌ను ప్రకటించిన పరిణామం కార్పొరేషన్‌కు మొత్తం 1.24 కొట్ల రూపాయల మేరకు నష్టం సంభవించినట్టు నేడు లోకసభలో పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ తెలియజేశారు.

శ్రీ ఎస్. ఎం. బెన్జ అడిగిన ప్రశ్నకు మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ సమాధానమిస్తూ, కొన్ని తరగతులకు చెందిన దాదాపు ఎనిమిది వేల మంది విషయంలో మేనేజిమెంటుకు, ఎయిర్ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్‌కు మధ్య ఒప్పందం కుదిరినట్టు, మిగిలిన తరగతులకు చెందిన ఉద్యోగుల కోరికల విషయమై రాయబారాలు కొనసాగుతున్నట్టు తెలియజేశారు.

కార్మికులకు మేనేజిమెంటుకు మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి తీసికొనదగు చర్యలను సూచించే విమిత్తం ఒక సలహా సంఘాన్ని నియమించినట్టు ఆయన ప్రకటించారు.

దొంగ రవాణా సాగిస్తున్నవారితో పోలీసుల సంఘర్షణ

పశ్చిమ పాక్ సరిహద్దులో

అమృత్‌సర్, జూన్ 4— అమృత్‌సర్ జిల్లాలో ఇండో-పాకిస్తాన్ సరిహద్దులో దొంగ రవాణా సాగిస్తున్న భారత, పాకిస్తాన్ ముఠాలతో 12 పార్టీ పోలీసులు సాయుధ సంఘర్షణ జరిపారు.

ఈ సందర్భంగా ఇరువురు దొంగరవాణా దారులు మరణించారు. ఎనిమిదిమందిని అరెస్టు చేశారు

సరిహద్దు భద్రతాదళాలవారు 50 వేల రూపాయల విలువగల దొంగవస్తువులను పట్టుకున్నారు.

చెరకు, ప్రత్తి ధరలపై నివేదిక

పరిశీలనలో వున్నట్టు రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 4— చెరకు, ప్రత్తి, జనుము ధరల విధానంపై వ్యవసాయదరల నిర్ణయ సంఘం ఇటీవల తన నివేదికలను సమర్పించింది. 1971_72 సీజనులో జరిపే వంటల కనీసధరలను కూడా తెలియజేసింది.

ఈ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే రాజ్యసభలో నేడు డాక్టర్ మాత్యుకురియన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అకాలీ లెజిస్లేచర్ పార్టీకి సమర్థన ఉపసంహరణ

ఎస్. ఎస్. పి. శాసన సభ్యుని ప్రకటన

చండీఘర్, జూన్ 4— అకాలీ లెజిస్లేచర్ పార్టీలో అసోసియేట్ సభ్యుడుగా వున్న ఎస్. ఎస్. పి. శాసన సభ్యుడు శ్రీ రూప్‌లాల్ పాత్రి పార్టీకి తన సమర్థనను ఉపసంహరించుకొన్నట్టు, శిరోమణి అకాలీదళ్‌తో సంబంధాలను తెగతెంపులు చేసికొన్నట్టు నేడు ప్రకటించారు.

కొందరు పంజాబ్ మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి విచారణ జరపడానికి అకాలీ లెజిస్లేచర్ పార్టీ నియమించిన ఉపసంఘాన్ని సంత్ ఫతేసింగ్ రద్దుచేసి నందుకు నిరసనగా తాను పార్టీ నుంచి వైదొలగుతున్నట్టు ఆయన విలేకరులకు చెప్పారు.

ఢిల్లీ హైకోర్టులో ధర్మతేజ బెయిల్ పిటిషన్

న్యూఢిల్లీ, జూన్ 4— ప్రజా నిధులను అపహరించిన కేసులో నిందితుడై, విచారణను ఎదుర్కొంటున్న డాక్టర్ ధర్మతేజ తనను బెయిల్‌మీద విడుదల చేయాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టుకు పిటిషన్ పెట్టుకున్నారు.

లండన్‌లో అరెస్టుచేసిన తర్వాత ఇండియాకు తీసికొని వచ్చినప్పటినుంచి శ్రీతేజను జుడిషియల్ కస్టడీలో వుంచారు. ఆయన బెయిల్ దరఖాస్తును ఢిల్లీ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జీ శ్రీ ఎస్. ఎస్. గిల్ విరాకరించారు

తనకు బెయిల్ మంజూరుచేసి, విడుదల చేయకపోతే కేసులో తన తరపున అవసరమైన సాక్ష్యాన్ని బయటపెట్టడం సాధ్యపడదని శ్రీ తేజ పేర్కొన్నారు.

తన ఆరోగ్యం కూడా సరిగా లేదని ఆయన తెలియజేశారు.

వైద్య నిపుణులు తనను పరీక్షించడానికి అవకాశం కల్పించాలని కూడా ఆయన కోరారు.

ఈ పిటిషన్ సోమవారం విచారణకు వస్తుంది.

ఫానింగ్ మంత్రితో శ్రీ చొక్కారావు చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 4— తెలంగాణా ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ జె. చొక్కారావు ప్లానింగ్ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో చర్చలు జరిపారు.

ఈయన శ్రీ సుబ్రహ్మణ్యంతో తెలంగాణా అభివృద్ధి పథకాల గురించి రాజకీయ పరిస్థితుల గురించి చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

హిందూమహాసముద్రంలో అగ్రరాజ్యాల చర్యలు

ప్రపంచం మొత్తానికే ప్రమాదమని శ్రీజగ్ జీవన్‌రామ్ హెచ్చరిక

బొంబాయి, జూన్ 4— హిందూమహాసముద్రం అగ్రరాజ్యాల క్రీడాస్థలిగా మారితే భారత ఉపఖండానికేకాక, మొత్తం ప్రపంచానికే ప్రమాదకరమని రక్షణ మంత్రి శ్రీ జగ్ జీవన్‌రామ్ హెచ్చరించారు.

ఇక్కడ శిక్షణ నౌక డిఫెన్సివ్ వార్షిక బహుమతి ప్రదాన సభలో ప్రసంగిస్తూ, హిందూ మహాసముద్రం ఉద్రిక్తతలకు నిలయంగా మారరాదని ఆయన అన్నారు.

స్థానిక వాణిజ్య నౌకల అభివృద్ధిపరచడంలో ఇండియా తీవ్రమైన కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

వ్యవసాయాభివృద్ధికి 45 కోట్ల ఋణం

ఇండియాకు అంతరాతీయ సంస్థచే మంజూరు

వాషింగ్టన్, జూన్ 4— హరియానా, తమిళనాడు రాష్ట్రాలలోని వ్యవసాయదారులకు సహాయం చేయడానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ భారత దేశానికి మొత్తం 45 కోట్ల రూపాయలకు రెండు ఋణాలు ప్రకటించింది.

ఈ ఋణాలను వడీలేకుండా ఇస్తుంది.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, భూమి సదునుచేయడానికి క్షేత్రాల యాంత్రికరణకు ఆర్థిక సహాయం చేయడానికి, వ్యవసాయదారులకు పరపతి సౌకర్యం ఎక్కువ చేయడానికి ఈ ఋణాలను ఉపయోగిస్తారు.

ఈ ప్రాజెక్టులలో 70 వేల మంది రైతులు పాల్గొంటారని, ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ఆహారధాన్యాలు, ఇతర ఉత్పత్తులవల్ల వ్యవసాయదారుల ఆదాయం పెరుగుతుందని ఆ సంస్థ నిన్న చేసిన ప్రకటనలో తెలియజేసింది.

ఈ రెండు రాష్ట్రాలలోను మొత్తం సంవత్సరానికి ఆహారధాన్యాల ఉత్పత్తి సుమారు ఆయిదు లక్షల టన్నులు పెరుగుతుందని, అన్ని పంటల ఉత్పత్తివల్ల సంవత్సరానికి వ్యవసాయదారులకు సుమారు 45.75 కోట్ల రూపాయలు ఆదాయం అదనంగా వస్తుందని భావిస్తున్నారు.

ఆ సంస్థ గడ ఇచ్చిన ఋణాలను ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పంజాబ్‌లలో ఈ రకమైన ప్రాజెక్టులకు ఉపయోగించారు

ఈ రెండు ఋణాలలో తమిళనాడుకు 26.25 కోట్ల రూపాయలు, హరియానాకు 18.75 కోట్ల రూపాయలు లభిస్తాయి

ఈ ఋణాలను 50 సంవత్సరాల తిరిగి చెల్లించాలి.

ద్రావిడ భాషా సంఘం స్థాపనకు నిర్ణయం

త్రివేండ్రం, జూన్ 4— ద్రావిడ భాషల అధ్యయనాన్ని పెంపొందించే విమిత్తం ద్రావిడ భాషా సంఘాన్ని నెలకొల్పాలని ప్రథమ అఖిలభారత ద్రావిడ భాషావేత్తల సమావేశంలో నిర్ణయించారు.

ఈ సంఘానికి వచ్చే సంవత్సరానికి అధ్యక్షులుగా వుండాలని ప్రముఖ భాషావేత్త డాక్టర్ సునీతికుమార్ చటర్జీని కోరాలని సర్వసభ్య సమావేశం నిర్ణయించారు.

(ప్రొఫెసర్ ఎళాంకలంకుంజన్ పిళ్ళై (మలయాళం), ప్రొఫెసర్ టి. పి. మీనాక్షి సుందరం (తమిళం) ప్రొఫెసర్ గంటి జోగిసోమయాజి (తెలుగు), ప్రొఫెసర్ ఎమ్. మరియప్ప భట్ (కన్నడం) ఉపాధ్యక్షులుగా వుంటారు.

కార్యవర్గంలో ఇండియా, పాకిస్తాన్‌లో అన్ని యూనివర్శిటీ భాషా శాస్త్రజ్ఞుల అధిపతులు సభ్యులుగా వుంటారు.

ఈ సారి సభలు 1972లో తిరువనంతపురంలో జరుగుతాయి.

అన్ని భాషలను సమానంగా చూడాలి. ఒక భాషను మరొక భాషాప్రాంతంలో బలవంతంగా బోధించాలని ప్రయత్నిస్తే సాంస్కృతిక సమైక్యతకు భంగం కలుగుతుందని ప్రొఫెసర్ సునీతి కుమార్ చటర్జీ హెచ్చరించారు. మహాసభలకు ఆయన అధ్యక్షత వహించారు.

మేఘాలయ సరిహద్దులలో పాక్ సైనికుల చర్యలు

షిల్లాంగ్, జూన్ 4— అస్సాం, రంగపూర్ సరిహద్దులో సౌన్పాట్ తదితర ప్రాంతాలపై 18 గంటల పాటు కాల్పులు జరిపిన పాకిస్తాన్ సైన్యం ఇప్పుడు మేఘాలయ, తూర్పు బెంగాల్ సరిహద్దులో విగారోహిల్స్, మైమన్‌సింగ్ జిల్లాలో సైనిక వ్యూహాలు రూపొందిస్తున్నదని అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్ దళాలు జాఫ్‌మర, మహారియన్ గంజారల్ ప్రాంతాలకు ఎదురుగా భారీ ఆయుధాలతో నిలచివున్నవి.

రెండు బస్సులు ఢీకొనగా 15 మందికి గాయాలు

పూనా, జూన్ 4— అహమద్‌నగర్ నుంచి సుమారు 32 కిలోమీటర్ దూరంలో వున్న నుపె అనుబోట మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన రెండు బస్సులు నేటి ఉదయం ఢీకొనగా పదిహేనుమందికి స్వల్పంగా గాయాలు తగిలాయి.

గాయపడినవారి మహారాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ ఎకే నాథ్‌భగవత్ కూడా వున్నట్టు తెలుస్తున్నది.

జీవవాక్కు

అద్భుత శక్తులు: ఒక విజ్ఞప్తి

యోగులకు, మహాత్ములకు అద్భుత శక్తి సంపన్నులకు మన దేశం పేరుపడింది. కొందరు వ్యక్తులు ఎవేవో అద్భుతాలు చేస్తున్నట్టు, కుదరని వ్యాధులను అద్భుతశక్తితో కుదుర్చుతున్నట్టు అప్పుడప్పుడు కథలు వింటూ వుంటాము. కనీసం ఈ కథలలో ఒక్కదానిలోనైనా సత్యం వున్నా, ఈ విషయానికి ఎంతో ప్రాధాన్య మివ్వాలి. అది పట్టాన శాస్త్రాన్ని, మన దృక్పథాన్ని కూడా విస్ఫోటకం చేయగలిగినట్టిది. అట్టుపు మనకు తెలిసిన శక్తి మాత్రమే కాక, ఒక కొత్త శక్తి కూడ వున్నదని భావించవలసి వస్తుంది.

ఇలాంటి మానసిక శక్తి ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని, మేము యోగులు, స్వాములు, సిద్ధ పురుషులకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నాము. వీరు మాత్రమే కాక అసాధారణమైన అనుభూతులను పొందిన సామాన్య మానవులను గురించి, మామూలుగా అసాధారణమని భావించబడే పనులు చేసేవారిని గురించి కూడా సమాచారాన్ని సేకరించ దలచాము.

"ఆంధ్రజ్యోతి" పాఠకులలో ఎవరికైనా అలాంటి శక్తులు వుంటే, లేదా అలాంటి శక్తి వున్నవారిని గురించి తెలిస్తే వారిని గురించి తెలుసుకొనగోరుతున్నాము. తమకు వున్న శక్తిని గురించి కాని, కలిగిన అనుభూతిని గురించి కాని అలాంటివారు సంగ్రహంగా వ్రాసినా, మమ్ము కలుసుకొనడానికి ఇష్టపడుతున్నారో లేనిదీ, ఆ శక్తిని తిరిగి ప్రదర్శించడం సాధ్యమైతే ప్రదర్శించడానికి ఇష్టపడుతున్నారో లేదో మాకు తెలియజేయగోరుతున్నాము. ఈ సందర్భంలో వ్రాసే ఉత్తరాలను "హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఆఫ్ సైకాలజీ అండ్ పారాసైకాలజీ, ఆంధ్ర యూనివర్శిటీ, విశాఖపట్నం—3"కు వ్రాయాలి.

కె రామకృష్ణరావు,
ప్రొఫెసర్ ఆఫ్ సైకాలజీ,
ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు.

గుప్తధనం నిరోధానికి కరెన్సీ నోట్ రద్దు సమస్య

కేంద్ర ఆర్థిక మంత్రి వై.బి. చవాన్ విముఖత

న్యూఢిల్లీ, జూన్ 4—

గుప్తధనం నిరోధానికి కరెన్సీ నోట్ల రద్దుచేయాలన్న ప్రతిపాదనకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో విముఖతను వ్యక్తపరచారు

గుప్తధనం వెలికి తీయడానికి పదిరూపాయలు, అంతకంటె పైబడిన నోట్ల రద్దు ప్రతిపాలనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదా? అని శ్రీ ఎస్.ఎ. ముదుగునాయకమ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ జవాబు చెబుతూ, పన్నుల ఎగవేత సమస్యను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నదని పన్నుల ఎగవేత ద్వారానే గుప్తధనం పెరుగుతున్నదని అన్నారు.

ప్రత్యేక పన్నుల ఎగవేతను నిరోధించడానికిచట్టబద్ధమైన పరిపాలనా, సంబంధమైన చర్యలను సూచించడానికి నిపుణుల కమిటీని నియమించడం జరిగిందని అన్నారు.

గుప్తధనం చెలామణిలో పెట్టే కొన్ని చర్యలను అరికట్టడానికి శాసనం తీసుకురావాలనే ప్రతిపాదనవుందని శ్రీ చవాన్ అన్నారు. ముఖ్యంగా తక్కువ విలువకటి ఆస్తుల విక్రయాన్ని నిరుత్సాహ పరచేందుకు చర్యలు గైకొనగలమని అన్నారు.

1966_67 ఆర్థిక సంవత్సరం అంతరాల ప్రకారం అయిదు లక్షలకుమించిన ఆదాయం వచ్చేవారి సంఖ్య 207 వుందని శ్రీ చవాన్ తెలిపారు. వారి సగటు వార్షిక ఆదాయం రు. 8.9 లక్షలు అని అన్నారు.

నగరాలలో ఆదాయం పరిమితి

కడచిన సంవత్సరం, ఈ సంవత్సరం బడ్జెట్‌లద్వారా నగరాలలో ఆదాయంపై పరిమితి విధించడం జరిగిందని శ్రీ చవాన్ అన్నారు

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ జవాబు చెబుతూ, గరిష్ఠ, కనిష్ఠ ఆదాయాలపై ప్రభుత్వానికి ఒక విధానం లేదని అన్నారు. అయితే బడ్జెట్టులో విధించిన పన్నుల ద్వారా నగరాలలో ఆదాయంపై పరిమితి విధించినట్టయినదని అన్నారు.

నగరాలలోని ఆస్తుల పరిమితి

నగరాలలోని ఆస్తులపై పరిమితి విధించుకు తమ పార్టీ కట్టుబడి వుందని శ్రీ చవాన్ తెలిపారు

అయిదు లక్షల రూపాయల గరిష్ఠ పరిమితిని విధించాలని రాష్ట్రాలకు సూచించామని ఆయన అన్నారు.

రూపాయి విలువ

కొన్ని సంవత్సరాల కంటె ఇండియా రూపాయి విలువ ఇప్పుడు ఎంతో సంతృప్తికరంగా వుందని శ్రీ చవాన్ అన్నారు.

ఇండియా విదేశ వాణిజ్యంలో లోటు తగ్గిపోయినదని. రిజర్వువిధులు గణనీయంగా పెరుగుతున్నాయని శ్రీ చవాన్ అన్నారు.

విదేశాలలోని మార్కెట్లలో మన రూపాయల విలువలో మార్పులేదని అన్నారు.

కొపెన్‌హాగన్, జూన్ 4— ఇటీవల ఈజిప్టు-సోవియెట్ యూనియన్ల మధ్య కుదిరిన మైత్రీ ఒప్పందం పట్టిమానియా ఘర్షణల సందర్భంగా తలెత్తిన నూతన ప్రమాదకర దశ అని ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ వ్యాఖ్యానించారు.

యుగోస్లావియాలో భావి ప్రభుత్వం రూపురేఖలు

బెల్‌గ్రేడ్, జూన్ 4—ప్రెసిడెంట్ టిటో పదవీ విరమణ దరువాత తలెత్తుతున్నట్లు ఏర్పాటుచేయాలనుకొన్న సమష్టి అధ్యక్ష మండలి వ్యవస్థలో భాగంగా యుగోస్లావియాలో 22 మంది సభ్యులుగల మంత్రివర్గం వుండనున్నది.

ఈ విషయాన్ని మొన్న యుగోస్లావియా పత్రికలు వెల్లడించాయి.

ఈ నూతన మంత్రిమండలి ప్రస్తుతం వున్న ఫెడరల్ ప్రభుత్వం పద్ధతులోనే పాలనుకుంటుందని అయితే, దేశం ని అరివర్గాలకు మరింత స్వపరిపాలన ప్రతిపత్తిని నూతన ప్రభుత్వం సంక్రమింపజేయగలదని పత్రికలు వ్రాశాయి.

ప్రపంచం బ్యాంకి సాయంతో వ్యవసాయ పథకాల అమలు

ఆంధ్రప్రదేశ్‌తో సహా మూడు రాష్ట్రాలలో

న్యూఢిల్లీ, జూన్ 4— ప్రపంచం బ్యాంకి నుంచి ఆర్థిక సహాయాన్ని కోరే విమిత్తం ప్రస్తుతం మూడు వ్యవసాయ పరపతి పథకాలను సిద్ధం చేస్తున్నట్లు నేడు రాజ్యసభలో వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే తెలియజేశారు.

ఈ పథకాలు ఉత్తర బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రాంతాలకు చెందినవని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలలో మూడు పథకాలు అమలులో వున్నట్టు శ్రీ షిండే ప్రకటించారు.

వెంకటగిరి రాజా మరణం

మద్రాస్ జూన్ 4— వెంకటగిరి రాజా శ్రీ వి. ఎస్. కె. కృష్ణ యాచేంద్ర గత మంగళవారం రాత్రి ఇక్కడ చనిపోయారు కొద్దికాలంగా ఆయన అస్వస్థతతో వున్నారు.

ఆయన వయస్సు 71 సంవత్సరాలు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

స్వర్గీయ యాచేంద్ర జస్టిస్ పార్టీలో ప్రముఖుడు.

ఉమ్మడి మద్రాసు శాసన సభలోను, స్వాతంత్ర్యానికి పూర్వం శాసన మండలిలోను ఆయన సభ్యులు.

పంజాబ్ మంత్రుల రాజీనామాలు

ఆమోదించాలని అకాలీదళ్ అధిష్ఠాన వర్గం నిర్ణయించలేదట

చండీఘర్, జూన్ 4— 24 మంది పంజాబ్ మంత్రుల రాజీనామాలు ఆమోదించి, మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని అకాలీదళ్ అధిష్ఠాన వర్గం నిర్ణయించిందనే వార్తను శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ ఖండించారు.

అకాలీదళ్ అధిష్ఠానవర్గం నిన్న సమావేశం కాలేదని, అట్టి నిర్ణయంకూడా గైకొనలేదని ఆయన అన్నారు.

అకాలీదళ్ అధిష్ఠానవర్గం నిన్న రాత్రి సమావేశమయి మంత్రుల రాజీనామాను ఆమోదించాలని నిర్ణయించినట్టు, మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని అంగీకరించినట్టు అకాలీదళ్ కార్యకర్త శ్రీ జగ్‌జిత్ సింగ్ పత్రికలవారికి తెలిపారు.

అకాలీ అధిష్ఠానవర్గం నిర్ణయం తనకు కూడ తెలియదని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్ అన్నారు

రైల్వేలో ఉద్యోగులకు పనిని బట్టి ప్రమోషన్

కొత్త పద్ధతి ప్రవేశపెట్టాలని సంకల్పించినట్టు రాజ్యసభలో మంత్రి శ్రీ హనుమంతయ్య ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 3—

రైల్వే ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపదికపై కాక పనిని బట్టి ప్రొమోషన్‌లు ఇవ్వడానికి ఉద్దేశించిన పథకాన్ని ప్రవేశపెట్టాలని సంకల్పించినట్టు రైల్వే మంత్రి శ్రీ కె. హనుమంతయ్య చెప్పారు.

రైల్వే బడ్జెట్‌పై మూడు రోజులు జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ రైల్వే బోర్డు సభ్యుల పదవీ కాలపరిమితిని కనీసం మూడునుంచి అయిదేళ్ళు చేయాలని తాను సంకల్పించినట్టు కూడా ఆయన చెప్పారు.

సభ్యత్వం తక్కువ కాలం వున్నప్పటంలో అతనికి పనిపట్ల ఆసక్తి వుండదని ఆయన అన్నారు.

చర్చ సందర్భంలో సభ్యులు రైల్వే బోర్డుకు చేసిన విమర్శలను గురించి ప్రస్తావిస్తూ బోర్డు అధికార వికేంద్రీకరణకు పరిపాలన సంస్కరణల సంఘం చేసిన సిఫారసులను సాధ్యమైనంత త్వరగా అమలు జరుపడానికి తగు చర్యలు గైకొనగలమని అన్నారు.

ఈ సందర్భంలో తాను రైల్వే బోర్డు సభ్యులు, జనరల్ రైల్వేల జనరల్ మేనేజర్ల సమావేశాన్ని తాను ఈవర్షం ఏర్పాటు చేసినట్టు ఆయన తెలియజేశారు.

పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన కొన్ని సిఫారసులను అమలు జరపడానికి కృషి ప్రారంభమైనవని, అయినా ఈ విషయంలో కేంద్ర మంత్రివర్గంతో సహా తగు అధికారుల అనుమతి తీసుకొనవలసివున్నందువల్ల ఇప్పుడు ఒక ప్రకటన చేయడం సాధ్యపడదని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

రైల్వే రాకపోకలలో జాప్యానికి అధికారులే బాధ్యత వహించేటట్టు చేయాలని నిర్ణయం గైకొన్నట్టు ఆయన అన్నారు.

ఈ నిర్ణయాన్ని అమలుజరుపవలసిందిగా అన్ని జనరల్ కార్యాలయాలను సర్క్యులర్ జారీ చేసినట్టు మంత్రి చెప్పారు.

పార్లమెంటు సభ్యుల సాయి సంఘం

రైల్వే పరిపాలనను తగు సూచనలు చేయడానికి పార్లమెంటు సభ్యులతో సాయి సంఘాన్ని ఏర్పాటుచేయాలని ఎంకర్పించినట్టు కూడా మంత్రి వెల్లడించారు.

అన్ని రాష్ట్రాల రాజధానులను బ్రాడ్‌గేజి పైన్లతో కలపాలని, వీటిన్నిటిని రిస్తిలో కలపాలని కొంతమంది చేసిన సూచనలో శ్రీ హనుమంతయ్య అంగీకరించారు.

ఇది చాలా అవసరమని, ఈ విషయం పార్టీలు కార్యక్రమాలు కృషిచేయగలనని మంత్రి పేర్కొన్నారు.

ఓటింగ్ వయస్సు పరిమితి తగ్గింపు

రాజ్యసభలో భూపేష్‌గుప్తా అనధికార బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 4— ఓటింగ్ వయస్సు పరిమితిని 21 నుంచి 18 ఏళ్ళకు తగ్గించడానికి ఉద్దేశించిన రాజ్యాంగం సవరణ బిల్లును కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు రాజ్యసభలో ప్రతిపాదించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచడానికి ఈ సవరణ అవసరమని ఆయన అన్నారు. బిల్లు లక్ష్యాలను, బిల్లు ప్రతిపాదనకు కారణాలను వివరిస్తూ 18 సంవత్సరాల యువకులు, యువతులకు రాజకీయ చైతన్యం వుంటుందని, వారు సమాజంలో ప్రముఖ పాత్ర నిర్వహించగలరని ఆయన అన్నారు.

18–21 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు ఓటుహక్కుకుండ ఎందుకు వుండాలో, తనకు అర్థంకావడం లేదని ఆయన అన్నారు.

వధూవరుల మధ్య గరిష్ఠ వయోభేదం

రాజ్యసభలో అనధికార బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 4— వింతువులను వివాహమాడ్డం వివాహం చేసుకొనే యువతికి, వరునికి వయస్సులో కేవలం 15 సంవత్సరాలు మించి వుండరాదన్న అనధికారబిల్లుపై రాజ్యసభ నేడు అసంపూర్ణంగా చర్చించింది. ఈ బిల్లు ప్రకారం వధూవరుల మధ్య వయస్సులో కేవలం 15 సంవత్సరాలకు మించి వుండకూడదు.

బిల్లును అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఇర్.సి. జైశాన్ ప్రతిపాదించారు.

ఉభయ కారణాలగా వివాహాలలో పొందిక లేకపోవడాన్ని నివారించడమే బిల్లు లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రజల అభిప్రాయాలు ముఖ్యంగా మహిళా సంస్థల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు బిల్లును అందజేయాలని శ్రీ జైశాన్ సూచించారు.

శ్రీ రాడి వార్యాయణ్ శ్రీమతి మంగళా దేవితల్వార్ శ్రీ శీలభద్రయాజి బిల్లును సమర్థించారు.

రైల్వే వాగన్ల సప్లయి పరిస్థితి

త్వరలో బాగుపడగలదని రాజ్యసభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, జూన్ 4— ప్రభుత్వం గైకొన్ని కొత్త చర్యల ఫలితంగా బొగ్గు రవాణాకు అవసరమైన వ్యాగన్ల సప్లయి పరిస్థితి త్వరలో బాగుపడగలదని ఇనుము ఉక్కు గనుల మంత్రి శ్రీ మోహన్ కుమార్ మంగళం నేడు రాజ్యసభలో హామీఇచ్చారు.

బొగ్గుధర ఇటీవల అకస్మాత్తుగా పెరిగిపోవడంపై శ్రీ పి. పి. మిశ్రా తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ దేశంలో శాంతిభద్రతల రక్షణలో బొగ్గు రవాణాకు అవసరమైన వాగన్ల దొరకక పోవడానికి కారణమని చెప్పారు.

నాల్గు పెద్ద విమాన ఆశ్రయాల నిర్వహణ

కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 4— దేశంలోని నాల్గు అంతరాష్ట్రీయ విమానాశ్రయాలను - ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు ఎయిర్ పోర్టులను నిర్వహించడానికి ప్రత్యేక సమ్మతిమైన కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఇందునిమిత్తం పార్లమెంట్ త్వరలో ఒక బిల్లును ప్రతిపాదించనున్నట్టు నేడు లోకసభలో శ్రీ గంగాదేవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పౌర విమానయాన శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ చెప్పారు.

మైసూరు రాష్ట్రంలో వ్రత్తి ఉత్పత్తి దారులవద్ద రిజర్వు బ్యాంకునుంచి తగినంత పరపతి లభించకపోవడంవల్ల కొన్ని కోట్ల విలువైన సరకు నిల్వ వుండిపోయినట్టు బెంగుళూరు వార్త.

బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్య

ఎం.పి. లతో సలహా సంఘం ఏర్పాటుకు శ్రీ భూపేష్ గుప్తా సూచన

న్యూఢిల్లీ, జూన్ 4—బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్యపై ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి పార్లమెంటులోని వివిధ పార్టీల ప్రతినిధులతో ఒక కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని రాజ్యసభలో కమ్యూనిస్టు గ్రూప్ నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా నేడు కోరారు.

బంగ్లాదేశ్ కాందిశీకుల సహాయం కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రకటనపై నేడే చర్చ జరగాలని శ్రీ రాజ్‌నారాయణ్ (ఎస్.ఎస్.పి) కోరారు.

బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్యను గురించి చర్చించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు కలకత్తా వెడుతున్నారని పార్లమెంటు వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ మొహంతా తెలియజేశారు.

ప్రధాని కలకత్తా వెళ్ళడానికి ముందు కాందిశీకుల సమస్యపై చర్చ జరగాలని పార్శ్వదృష్టిగల సభ్యుడు చితాబసు పట్టుబట్టారు.

ఈ సమస్యపై ఈ రోజు చర్చలు జరగడానికి అవకాశం కలిగేమో వరిశీలించాలని ప్రభుత్వాన్ని డిప్యూటీ చైర్మన్ డి. భోజగడే ఆదేశించారు.

కేరళలో నక్సలైట్ల పరారీకి తోడ్పడిన వ్యక్తి పట్టివేత

త్రిచూరు, జూన్ 4— క్రిందటి గురువారం వియ్యూరు సెంట్రల్ జెయిల్ నుంచి తొమ్మిది మంది నక్సలైట్ల పరారీకి మూలకారకుడని అనుమానిస్తున్న మురళి అను వ్యక్తిని మొన్న రాత్రి ఇక్కడికి సుమారు 28 కిలో మీటర్ల దూరంలోవున్న దట్టమైన మయన్నూరు అడవులలో పట్టుకున్నట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ రాజగోపాలాచారితో శ్రీ బ్రహ్మానందరెడ్డి భేటీ

మద్రాసు, జూన్ 3— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారిని కలుసుకొన్నారు.

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా మూడవ తేదీ సాయంత్రం విమానంలో బొంబాయి వెళ్ళినట్టు మద్రాసు వార్త.

ఇండియాకు అమెరికా విమానాలు

(1వ పేజీ తరువాయి)

మానవతావాద కారణాలపై ఐక్యరాజ్య సమితికి 25 వేల రూపాయలు అందచేయాలని నేపాల్ నిర్ణయించింది.

ఉథాంట్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం చేయడం జరిగింది.

జపాన్ ప్రధానికి శ్రీమతి గాంధి లేఖ

టోక్యో, జూన్ 4—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్య గురించి వ్రాసినలేఖ జపాన్ ప్రధాని ఇసాకు సాటోకు అందినట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడించారు.

భారత రాయబారి విన్సెంట్ కోయిల్‌హో ఈ లేఖను సాటోకు అందజేశారు.

శ్రీమతి గాంధి తమ లేఖలో శరణార్థుల సమస్య గురించి వివరించి ప్రపంచ దేశాల సహాయం కోరారు.

యుగోస్లావియా ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 4 — తూర్పు బెంగాల్ శరణార్థులు ఇండియాలోనికి అధిక సంఖ్యలో ప్రవేశించడంవల్ల యుగోస్లావియా ఆందోళన వ్యక్తపరచింది.

శరణార్థుల ప్రవాహాన్ని అరికట్టడానికి ప్రయత్నాలు జరగగలవన్న ఆశాభావాన్ని యుగోస్లావియా విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడించారు.

ఆలిండియా రేడియో వాణిజ్య ప్రసారాలు

న్యూఢిల్లీ, జూన్ 4— వివిధ భారతి వాణిజ్య ప్రసారాలను 18 కేంద్రాలనుంచి జరుపుతున్నట్టు సమాచారశాఖ ఉప మంత్రి శ్రీ డి. పి. సింగ్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

దశలవారీ కార్యక్రమం ప్రకారం మిగిలిన కేంద్రాలకు కూడా వర్తింపజేస్తారు.

1971 జనవరి, ఏప్రిల్ నెలలలో ఆలిండియా రేడియోకు కోటి 24 లక్షల ఆదాయం వచ్చింది.

తిరువేంద్రం, జూన్ 4— కేరళలో కోటిరూపాయల పెట్టుబడితో పబ్లిక్ రంగంలో నెలకొల్పిన కొచదాల ఫ్యాక్టరీకి నిన్న ఇక్కడ రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఎస్. కె. బాలకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఫ్యాక్టరీలో సంవత్సరానికి 60 లక్షల విలువైన కొచదాలు ఉత్పత్తి అవుతాయి. ఈ సంఘటన జరిగింది.

ఎన్. సి. సి కి చెందిన నౌకాదళ విభాగంలో ఏర్పాటుచేసిన బోట్లను లాగే పందెంలో చాంపియన్ షిప్పును గెలుచుకున్న మహారాష్ట్రి దళం కెప్టెన్ ఎన్. సి. సి. డైరెక్టర్—జనరల్ మేజర్-జనరల్ హెచ్ జి హజారి నుంచి కప్పును స్వీకరిస్తున్న దృశ్యం

"మైదాపై సుంకాన్ని ఉపసంహరించుకొనాలి"

లోకసభలో బడ్జెట్‌పై రెండవరోజు చర్చ సందర్భంలో అన్నిపక్షాల సభ్యుల సూచన

న్యూఢిల్లీ, జూన్ 3—

జనరల్ బడ్జెటుపై రెండవ రోజు చర్చ సందర్భంలో లోకసభలో అన్ని పక్షాల సభ్యులు మైదాపై విధించిన సుంకాన్ని ఉపసంహరించుకొనాలని కోరారు.

కార్మికులకు ఆహారంగా రొట్టె అవసరమైనదని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా చేసిన వాదనను ఇద్దరు కాంగ్రెసు సభ్యులు బలపరచడం మాత్రమేకాక ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా ఒప్పుకొన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనలు దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకుగాని సాంఘిక న్యాయానికిగాని తోడ్పడవని శ్రీ ఇంద్రజిత్ గుప్తా అన్నారు.

శ్రీ గుప్తా నేడు చర్చను కొనసాగిస్తూ బడ్జెట్‌లో పాలక పక్షానికి గత ఎన్నికలలో ప్రజల పూర్తి మద్దతును అవకాశంగా తీసుకొని సాహసోపేతమైన చర్య ఏదీ గైకొనకపోవడం పై విరాళి కలిగించినదని అన్నారు.

ఆర్థిక మంత్రి తన "వలసు" గ్రామీణ ప్రాంతాలకు విస్తరించవలిదే దేశాభివృద్ధికి అవసరమైన వనరులను సమకూర్చుకొనగలరని శ్రీ గుప్తా అన్నారు.

బడ్జెట్‌లో కార్పొరేట్ రంగంపై పుకు పెళ్ళలేదని ఆయన అన్నారు. అభివృద్ధి కావలసిన వనరులను సమకూర్చే భారాన్ని సామాన్య మానవునిపై మోపారని ఆయన విమర్శించారు.

కడచిన సంవత్సరం పన్నుల బకాయిలు ఏడు వందల కోట్లు వుండగా తిరిగి ప్రజలపై పన్నులు వేసే నైతికహక్కు ఆర్థికమంత్రికి లేదని ఆయన విమర్శించారు.

మైదాపై సుంకాన్ని తగ్గించాలని కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ భంజారీ సూచించారు.

దేశం ఈ నాడు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు శ్రీ చవాన్ బడ్జెట్‌లో సమాధానం లేదని జనసంఘ్ సభ్యుడు శ్రీ మాధవరావు సింధియా అన్నారు.

ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను పాలకపక్షం నెరవేర్చలేదనడానికి ఈ బడ్జెట్ నిదర్శనమని ఆయన అన్నారు.

ఆర్థిక మంత్రి పన్నుల ప్రతిపాదనలు పరోక్షమైనవని, అవి జీవన వ్యయాన్ని పెంచబోవని కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. దామని అన్నారు.

సామాన్య మానవునిపై ఎక్కువ భారం మోపినందుకు ఎస్, ఎస్. పి. సభ్యుడు శ్రీ రామ్‌లాల్‌సింగ్ ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

మొట్టమొదటిసారిగా "సోషలిస్టు బడ్జెట్" ప్రతిపాదించినందుకు ఆర్థిక మంత్రిని కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ స్వామినాథన్ అభినందించారు.

మైదాపై సుంకాన్ని ఉపసంహరించుకొనాలని ఆయన కోరారు.

ఎన్నికలలో తమ పార్టీ వాగ్దానాలను నెరవేర్చడానికి ఆర్థికమంత్రి నివేదయత్నం చేశారని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సిబ్బన్ లాల్ సక్సేనా అన్నారు.

ఇది నిజమైన సోషలిస్టు బడ్జెటు అని శ్రీ పి. కె. ఘోష్ (కొత్త కాంగ్రెసు) అన్నారు మైదాపై సుంకాన్ని ఆర్థికమంత్రి ఉపసంహరించుకొనగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

గిరిజనులకు, హరిజనులకు రాష్ట్రంలో 70 వేల ఇండ్లు

12 కోటితో సహకార సమాఖ్య ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 4—

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 70 వేల ఇండ్లను వెనుకపడిన కులాలు, తెగలవారికి ప్రభుత్వం కట్టిస్తుంది. ప్రతి ఇంటి ధర వెయ్యి రూపాయలు.

ఈ వారంలో రాష్ట్ర ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాలు, తెగల సహకార గృహనిర్మాణ సమాఖ్యను" ఏర్పాటు చేశారు.

హరిజనులు ఇండ్లు కట్టుకొనడానికి అప్పులు ఇవ్వడమే లక్ష్యం.

ఈ పథకంక్రింద ప్రయోజనం పొందగోరే ప్రతి సభ్యుడు వాటా పెట్టుబడిక్రింద 60 రూపాయలు చెల్లించాలి. ఈ మొత్తంలో ముందు పది రూపాయలు, మిగిలిన 50 రూపాయలు సమాఖ్యకు అప్పుకింద చెల్లిస్తారు.

నిర్మాణం పూర్తిఅయిన తరువాత ఇంటిని సభ్యునికి ఇచ్చివేస్తారు. ఇంటికి అయిన మొత్తాన్ని 20 సంవత్సరాలలో చెల్లించివేయాలి.

ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్. శ్రీరాములు నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

వాటా పెట్టుబడిగా రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఇస్తుంది, 12 కోటి 60 లక్షల రూపాయల విలువపై జీవితబీమా సంస్థను కోరినట్టు శ్రీ శ్రీరాములు వివరించారు.

"తిరుపతి కాల్పులపై న్యాయ విచారణ జరపాలి"

ముఖ్యమంత్రికి ముగ్గురు ఎం. పి. ల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4— మే 12 వ తేదీన తిరుపతిలో జరిగిన కాల్పులపై న్యాయ విచారణ జరపాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ముగ్గురు పార్లమెంటు సభ్యులు సంయుక్తంగా లేఖ వ్రాశారు.

(ఎస్. జి. ఓ.ల సమ్మెకు సానుభూతిగా రాష్ట్రవ్యాప్తంగా హర్తాళ్ జరిగిన సందర్భంలో తిరుపతిలో కాల్పులు జరిగాయి. ఆ కాల్పులలో ఇద్దరు మరణించారు.)

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ ముందుగా ఇతర వద్దతులు అవలంబించకుండా కాల్పులకు ఉత్తర్వు జారీచేశారని అందువల్ల దానిపై న్యాయ విచారణ జరగాలని వారు కోరారు.

ఆ లేఖపై ఈ క్రిందివారు సంతకాలు చేశారు:

ఆంధ్రప్రదేశ్ ప్రేస్‌యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. భద్రం, ఆలిండియా ప్రేస్‌యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పి. బాలచంద్ర మీనన్, పార్శ్వదృష్టి బ్లాక్ నాయకుడు శ్రీ చిత్తాలను.

మిలిటరీ సిబ్బందితో రైలు ప్రయాణీకుల సంఘర్షణ

మద్రాసు, జూన్ 4 — మొన్న బెంగుళూరు-మద్రాసు మెయిల్‌లో ప్రయాణం చేస్తున్న మిలిటరీ సిబ్బందికి, పౌరులకుమధ్య కొట్లాట జరగగా అయిదుగురు మిలిటరీ ఉద్యోగులు గాయపడ్డారు.

మద్రాసుకు సుమారు 64 కిలో మీటర్ల దూరంలోవున్న మోరూరు రైల్వేస్టేషన్‌లో ఈ సంఘటన జరిగింది.

ఇంగ్లండ్ పర్యటనకు క్రికెట్ జట్టు పేర్ల ప్రకటన

ఇంజనీర్, అబ్బాస్ అలీబేగ్, చంద్రశేఖర్‌లకు స్థానం

బొంబాయి, జూన్ 4— ఇంగ్లండ్‌లో ఈ నెలాఖరు నుంచి పర్యటించనున్న భారత క్రికెట్ జట్టులోని 17మంది ఆటగాళ్ళ పేర్లను నేడు ప్రకటించారు. ఈ జట్టులో వరూక్ ఇంజనీర్‌తో పాటు టి. ఎస్. చంద్రశేఖర్. ఎ. ఎ. బేగ్, మోహిందర్ అమర్‌నాథ్, లేదా కిర్మాణీలకు స్థానం వుంది.

ఈ ఏడాది మొట్ట ఇండీస్‌లో పర్యటించిన జట్టులోని జయసింహ, సలీమ్ దురాని, జీప్ బాయిలకు ఇందులో స్థానం రాలేదు.

మొత్తం పర్యటనలో పాల్గొనడానికి వరూక్ ఇంజనీర్‌కు అవకాశం లేనిపక్షంలో మోహిందర్ అమర్‌నాథ్ ఐదులు మైసూరు వికెట్ కీపర్ కిర్మాణీకి అవకాశం వుంటుంది.

వరూక్ ఇంజనీరు మొత్తం పర్యటనలో పాల్గొనేది, లేక కొంతవరకే పాల్గొనేది ఇంకా స్పష్టం కాలేదని బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ ఎం. ఎ. చందాగాడ్కర్ పత్రికల వారితో చెప్పారు. అందువల్లనే 17 వ స్థానం అమరనాథ్ లేక కిర్మాణులకు అవకాశం కల్పించడానికి భారీగా వుండడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ జట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయిదుగురు ఆటగాళ్ళు వున్నారు.

జట్టు వేర్లు: అజిత్ వాడేకర్ (కెప్టెన్) ఎస్. వెంకటరాఘవన్ (వైస్ కెప్టెన్) అబిద్ అలీ, దిలీప్‌సింగ్ వేడే, ఎఫ్.ఎం. ఇంజనీర్, ఎ.వి. మా. కడ్, ఇ. ఎం. ఎస్. ప్రసన్న, జి.ఆర్. విశ్వనాథ్, డి. ఎస్. వర్దేకాయు, ఇ. డి.సోల్కార్, జె. జయంతిలాల్, పి. కృష్ణమూర్తి, సునీల్ గవాస్కర్, బి ఎస్. చంద్రశేఖర్, ఎ ఎ. బేగ్. అమర్‌నాథ్.

ఈ జట్టు మేనేజర్‌గా లెఫ్టినెంట్ కర్నల్ హెమ్ అధికారి వుంటారు. కోశాధికారిగా క్రికెట్ కంట్రోల్ బోర్డు సీనియర్ వైస్-ప్రెసిడెంట్ శ్రీ రామ్‌ఏకాశ్ మెహ్రా వ్యవహరిస్తారు.

నౌకా రవాణా ఛార్జీల పెంపు సల ప్రభావం

ఎగుమతులపై ఉంటుందని లోకసభలో మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, జూన్ 4— పశ్చిమ, తూర్పు దేశాల నౌకా రవాణా సంస్థలతో ఇటీవల చేసుకున్న ఒప్పందం, ఫలితంగా రవాణా ఛార్జీల పెరుగుదలవల్ల ఎగుమతులు తగ్గవచ్చునని షిప్పింగ్, రవాణా మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు లోకసభలో అంగీకరించారు.

అయినప్పటికీ, ఈ ఛార్జీల పెరుగుదల ప్రభావం జపాన్, హాంకాంగ్‌లకు చేసే ఎగుమతులపై ఏ మేరకు ఉంటుందో ఈ దశలో చెప్పడం కష్టమని శ్రీ ఇంద్రజిత్ గుప్త అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

నౌకల నిర్వహణ వ్యయం పెరిగిందని శ్రీ రాజ్‌బహదూర్ అంగీకరించారు. కాని, వేటిని కంట్రోల్ చేయాలి, వేటిని చేయకూడదు అన్న వివక్షణ చేయాలని భారతదేశం కోరుతున్నదని, ఈ సమస్యను గురించి చర్చ జరపడానికి వారం రోజులలోపల అధికార ప్రతినిధివర్గం ఒకటి లండన్ వెళ్ళబోతున్నదని మంత్రి చెప్పారు

ఉత్తరాల బట్వాడాపై అధికారుల ఆకస్మిక తనిఖీ

లేకపోతే ప్రమోషన్లకు దెబ్బ కాగలదని మంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 4— రాజధానిలో పోస్టాఫీసులను ఆకస్మికంగా తనిఖీ చేసి తద్వారా ఉత్తరాలు త్వరగా బట్వాడా కావడానికి చేపట్టవలసినదని కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ హేచ్. ఎన్. బహుగుణ నేడు ఢిల్లీ ప్రాంతం తపాలా శాఖ డైరెక్టర్‌ను కోరారు.

న్యూఢిల్లీలో నిగోర్ దభానను పోస్టాఫీసును మంత్రి శ్రీ బహుగుణ ఆకస్మికంగా తనిఖీ చేయగా బట్వాడా కాకుండా 20 వేల ఉత్తరాలు కనిపించాయి.

వర్యవేక్షణలో సఫలమైతే ప్రమోషన్లకు దెబ్బ తగులుతుందని కూడా ఆయన హెచ్చరించారు.

ఢిల్లీ పోస్టాఫీసును ఆకస్మికంగా తనిఖీ చేసినపుడు కనిపించిన వర్తమానాలపై అందుకు సంబంధించిన అధికారిని తక్షణమే బదిలీ చేశారు.

రాష్ట్రపతికి, పత్రికలకు, వార్తా సంస్థలకు వ్రాసిన ఉత్తరాల కట్టలు ఆయనకు కన్పించినాయట.

అకాలీ మంత్రులపై అవినీతి ఆరోపణలకు దర్యాప్తు సంఘం

నియమించలేదని ఫతేసింగ్ ప్రకటన

చండీఘర్, జూన్ 3— కొంతమంది మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణల దర్యాప్తుకు అకాలీదళ్ అయిదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించినట్టు వచ్చిన వార్తలను అకాలీదళ్ నాయకుడు సంత్ ఫతేసింగ్ ఖండించారు.

గత మంగళవారంనాడు జరిగిన అకాలీ లెజిస్లేచర్ పార్టీ, అత్యవసర సమావేశంలో అట్టి కమిటీ ఏర్పాటు ప్రతిపాదనను గురించి చర్చించామని, అయితే అట్టి కమిటీని నియమించలేదని. ఈ విషయంలో తుది నిర్ణయం గైకొనవలసి వుస్తుందని ఆయన పత్రికల వారితో చెప్పారు.

కొంతమంది మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణల దర్యాప్తుకు సంత్ ఫతేసింగ్ నాయకత్వాన అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించినట్టు గత మంగళవారం నాడు లెజిస్లేచర్ పార్టీ సమావేశం తరువాత అకాలీదళ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జగ్జిత్ సింగ్ ప్రకటించారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ మాట్లాడుతూ ఆ విషయాన్ని ధృవీకరించారు. ఆ కమిటీ తీర్పుకు ప్రభుత్వం కట్టుబడి వుండగలదని ఆయన చెప్పారు.

రైల్వేబోర్డు అడిషనల్ మెంబర్ శ్రీ కె. వైద్యనాథ్ పెరంబూర్‌లోని రైలు పెట్టెల ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌గా జూన్ మూడవ తేదీన పదవీ స్వీకారం చేసినట్టు మద్రాసు వార్త.

బంగారం కంట్రోల్ ఉత్తర్వు రద్దు సమస్య

ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర ఆర్థిక శాఖ సేట్ మంత్రి శ్రీ గణేష్ వెల్లడి

పన్నుల ఎగవేత నిరోధానికి చర్యలు గైకొంటున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4—

బంగారం కంట్రోల్ ఉత్తర్వును రద్దుచేసే ప్రతిపాదన లేదని కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె.ఆర్. గణేష్ నేడు లోకసభలో స్పష్టపరచారు.

శ్రీ కె. లక్కప్ప అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, దేశంలోకి బంగారం దొంగ రవాణాద్వారా రాకుండా నివారించడానికి ప్రభుత్వం పెక్కు చర్యలను గైకొన్నదని అన్నారు.

కేంద్ర వ్రణాళికా శాఖ సేట్ మంత్రి శ్రీ మోహన్‌ధారియా ఇటీవల బొంబాయిలో జర్నలిస్టులతో మాట్లాడుతూ, బంగారం గురించి చెప్పిన అభిప్రాయాలు వ్యక్తిగతమైనవని, ప్రభుత్వం అభిప్రాయాలు కావని శ్రీ గణేష్ అన్నారు.

కుటుంబానికి 20 తులాల బంగారం పరిమితిని విధించాలని, మిగిలిన బంగారాన్ని స్వాధీనపరచుకొనాలని శ్రీ ధారియా సూచించారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ, బంగారం అంటే స్త్రీలకే మోజుకాదని, పురుషులు కూడా బంగారం వల్ల మోజును ప్రదర్శిస్తున్నారని, బంగారం వినియోగాన్ని నిరుత్సాహపరచడానికి మహిళా సంఘాల తోడ్పాటును స్వీకరించాలని ఆమె అన్నారు

పన్నుల ఎగవేత నిరోధక చర్యలు

దేశంలో పన్నుల ఎగవేత పెద్దయెత్తున కొనసాగుతున్నప్పటికీ, ఎంతమొత్తం ఎగవేసినదీ అచ్చితంగా చెప్పజాలమని శ్రీ కె. ఆర్. గణేష్ అన్నారు.

పన్నుల ఎగవేత నిరోధానికి ప్రభుత్వం పెక్కు చర్యలను గైకొన్నదని, బకాయిలను కూడా వసూలు చేస్తున్నారని మంత్రి అన్నారు.

పన్నులను ఎగవేసినవారి ఆస్తులను, గుత్తసంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనపరచుకొనగలదా అని శ్రీ చంద్రప్పన్ అన్నారు.

గుత్తసంస్థలు మాత్రమే పన్నులను ఎగవేయడంలేదని, ఇతర సంస్థలు, వ్యక్తులు కూడా ఈ చర్యకు పాల్పడుతున్నారని శ్రీ గణేష్ అన్నారు.

ఈ సమస్యను ఒక సంఘం పరిశీలిస్తున్నదని, ఆ సంఘంతాత్కాలిక వివేదికను సమర్పించిందని, దానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ గణేష్ అన్నారు.

దాదాపు నాలుగు వేల కోట్ల మేరకు పన్నుల ఎగవేత వున్నట్టు ఆర్థికవేత్తల అంచనా అని శ్రీ ఎస్. ఎం. జెర్జీ అన్నారు. పన్నుల ఎగవేత నిరోధానికి కఠినమైన చర్యలు గైకొనాలని అన్నారు.

శ్రీ స. జీవయ్యతో శ్రీ చొక్కారావు చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 3— తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ చొక్కారావు నేడు కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యను, హోంశాఖ మంత్రి శ్రీ కె. వి. పంత్‌ను కలుసుకున్నారు.

శ్రీ చొక్కారావు వారితో తెలంగాణా సమస్యనుగురించి చర్చించినట్టుభావిస్తున్నారు.

కాందిశీకుల సహాయార్థం అమెరికా చే 12 కోట్ల మేరకు విరాళం

న్యూయార్క్, జూన్ 3— ఇండియా వచ్చిన తూర్పు బెంగాల్ కాందిశీకులను 7.5 నుంచి 12 కోట్ల రూపాయల మేరకు విరాళమివ్వడానికి అమెరికా సిద్ధంగావున్నట్టు తెలుస్తున్నది.

కాందిశీకులను చేరవేయడానికి విమానాలను సమకూర్చడానికి కూడా అమెరికా సిద్ధంగా వున్నారట.

ఇండియాకు అమెరికా చాలా తక్కువగా సహాయం చేస్తున్నదని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ విమర్శించిన తరువాత అమెరికా పథకాలను గురించి తెలియవచ్చింది.

40 లక్షలమంది కాందిశీకులకు 90రోజుల పాటు సహాయం చేయడానికి 225 లక్షల రూపాయల వ్యయంకాగలదని. అందులో సగం వ్యయాన్ని భావించడానికి అమెరికా సిద్ధంగా వున్నదని విదేశాంగశాఖ తనకు చెప్పినట్టు కెనెడీ తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వానికి అజయ్ ముఖర్జీ హెచ్చరిక

కలకత్తా, జూన్ 3— ఇంగ్లాండ్ నుంచి వచ్చిన కాందిశీకుల బాధ్యతను వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొనకపోతే తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయగలనని శ్రీ అజయ్‌ముఖర్జీ హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

కాందిశీకులు అసంఖ్యాకంగా రావడంవల్ల రాష్ట్రం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చిందని పేర్కొంటూ ప్రధానికి ఇటీవల వ్రాసిన లేఖలో ఆయన పై విధంగా హెచ్చరించారు.

న్యూఢిల్లీ, జూన్ 4— ఐఓటీపై ప్రసంగించడానికి సిద్ధమైన తనపార్టీ సభ్యులకు కాలనియంత్రణ విధించడంతో విన్న శోకసభనుంచి కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నావల్ కిశోర్ శర్మ వాకౌట్ చేశాడు.



విశాఖపట్నంలోని జలాంతర్గామి స్థావరంలో నావికుల నివాస గృహాల కాలనీకి రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి చిత్రం

బ్రహ్మానందరెడ్డికి శ్రీ కరుణానిధి విజ్ఞప్తి

హెచ్చు అధికారాల సమస్యపై

మద్రాసు, జూన్ 3— కేంద్రంనుంచి ఇతోధిక అధికారులు సంపాదించడానికి రాష్ట్ర ప్రభుత్వంచేసే ప్రయత్నాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సహకారాన్ని శ్రీ కరుణానిధి కోరాడు.

మెరీనాబీచ్‌లో పౌరుల కమిటీ తన జన్మదినోత్సవ సందర్భంలో జరిగిన సన్మాన సభలో అలా అన్నాడు.

దేశంలో సామాజిక పరివర్తన తీసుకొని రావడానికి ఇప్పుడు వున్న అధికారాలలో మార్పు అవసరంలేదు.

యమునలో పడవ మునిగి 15 మంది గల్లంతు

మథుర, జూన్ 3— యమునానదిలో ఒక పడవ తలక్రిందులు కాగా కనీసం 15 మంది మరణించారు.

ఆ పడవలో 60 మందికి పైగా ప్రయాణం చేస్తున్నారట.

నల్గురు స్త్రీలు. ఇద్దరు పిల్లలను జాలరులు కాపాడారు. అనువత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా వుంది.

నేటి సాయంత్రం వరకు గల్లంతు అయిన వారికోసం రక్షక దళాలు గాలిస్తూనే వున్నాయి

చిన్న పార్టీలతో జాతీయ ఐక్యసంఘటన ఏర్పాటు

శ్రీ గోరేవంటి నాయకులు చొరవ తీసుకొనాలని శ్రీ సంజీవరెడ్డి సూచన

అనంతపురం, జూన్ 3— దేశంలోని చిన్న చిన్న పార్టీలతో ఐక్యసంఘటనవంటి దానిని నెలకొల్పడానికి పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. గోరేవంటి నాయకులు చొరవతీసుకొనడం బాగుంటుందని శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ఈ వారం మొదట పి. టి. ఐ. విలేకరికి ఒక ఇంటర్వ్యూ ఇస్తూ అటువంటి సంస్థకు చెక్కుచెదరని క్రమశిక్షణ వుండాలని, దేశంలో ప్రజాస్వామ్య సోషలిజం అభ్యుదయకర పంథాలో నడిచేటట్టు కూడాలని అన్నారు.

ఈ నూతన పార్టీ కొత్త కాంగ్రెసుకు ప్రత్యామ్నాయం కావలెనని అన్నారు.

తనకూగల కొన్ని అభిప్రాయాలను వివరించి ప్రాయవలసిందని శ్రీ గోరే ఇటీవల ఒక లేఖ వ్రాసినట్టు శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

ఇప్పుడువున్న చిన్న పార్టీలతో ఫ్రంట్ ఏర్పాటుకు శ్రీ గోరే తదితర నాయకులు కృషిచేయగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

దేశానికి ఏదికుందిదో కాలే నిర్ణయించుకొనడానికి వీలుగా తాను ఇప్పుడు బాగానే వున్నట్టు. ఆ పార్టీలకు తాను సహాయం చేయగలనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి పాతకాంగ్రెసువర్కింగ్ కమిటీకి రాజీనామా ఇచ్చారు.

సెప్టెంబర్‌నాటికి సమితిలో చైనా సభ్యత్వం?

న్యూయార్క్ వర్గాలలో ఊహాగానాలు

న్యూయార్క్, జూన్ 3— ప్రెసిడెంట్ నిక్సన్ కొత్త సూదనలనుబట్టి వచ్చే సెప్టెంబర్‌లో జరిగే ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలోనే చైనాను సమితిలోకి చేర్చుకోవచ్చునన్న ఆశలు చిగురించాయి.

సమితిలో చైనా సభ్యత్వం గురించి తీసుకోవలసిన వైఖరిని గురించి అమెరికా పునఃపరిశీలన అరు వారాలలో పూర్తి కావచ్చునని నిక్సన్ మంగళవారం నాడు వాషింగ్టన్ పత్రికా గోష్ఠిలో అన్నారు.

ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం ఈ సమస్యపై తైవాన్‌తోను, ఇతర మిత్ర ప్రభుత్వాలతోను సమాలోచనలు జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

మైసూరులో ఎన్నికలు

అక్టోబరు ఆఖరులోగా సాధ్యం కావని గవర్నరు వెల్లడి

బెంగళూరు, జూన్ 3— అక్టోబరు నెలాఖరులోగా మైసూరు రాష్ట్ర అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు జరపడం సాధ్యం కాదని కేంద్రానికి తెలియజేసినట్టు మైసూరు గవర్నర్ శ్రీ ధర్మవీర పత్రికా విలేకరులతో చెప్పారు.

అయితే ఈ విషయంలో నిర్ణయం రాజకీయ స్థాయిలో జరగాలని ఆయన అన్నారు. పరిపాలన సౌలభ్యం దృష్ట్యా అక్టోబర్ నెలాఖరులోగా ఇది సాధ్యం కాదని ఆయన అన్నారు.

రాష్ట్రపాలన కమిటీలకు సభ్యుల నియామకంలో వచ్చిన అపార్థాలను తొలగించే క్రమంలో తాను మైసూరు ఎం. పి. లతో చర్చలు జరిపానని ఆయన అన్నారు.

తాను పార్లమెంటు సభ్యులతో అవసరమైనపుడు సంప్రతిస్తూ వుంటానని ఆయన చెప్పారు.

మైసూర్‌లో నీటి తీరువా సమానంగా నిర్ణయిస్తూ ఒక ఆర్డినెన్సు ప్రభుత్వం చేయగలదని ఆయన చెప్పారు.

భిక్షుకవృత్తి నిర్మూలనకు తమిళనాడు దీక్ష

మద్రాసు, జూన్ 3— రాష్ట్రంలోని 60 వేల మంది భిక్షుకులకు రామన్న అయిదేళ్ళలో పునరావాసం కల్పించడానికి ప్రభుత్వంతో సహకరించవలసిందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అలా అన్నారు :

తమిళనాడు నీదులో భిక్షుకుడు అన్నవాడు కనిపించరాదని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

ఈ విషయంలో సహకరించినట్టయితే తన జన్మదినానికి అదే కానుక కాగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

భిక్షుక పునరావాస విధిని సేకరించడానికి ప్రారంభం చేస్తూ అలా వివరించారు.

శ్రీ కె. కె. షా ప్రతిపాదన

విడుచేదలకు గృహ నిర్మాణాల విషయం పెద్ద సమస్యగా తయారైందని నేను తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా అన్నారు.

దేశంలో మొత్తం 9 కోట్ల 18 లక్షల ఇండ్లు కావాలి. బాగా తక్కువ అరీదులో అయితే 33 వేలు ఖర్చు అవుతుందని అన్నారు.

దేశంలోని ఒక మారికివాడలో నే ఇండియాకు ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ సాధ్యం కావచ్చునని కూడా గవర్నర్ శ్రీ షా అన్నారు.

నిరుద్యోగ భీమా పథకం సమస్య

ప్రభుత్వం పరిశీలించగలదట

న్యూఢిల్లీ, జూన్ 3— నిరుద్యోగ భీమా పథకం ప్రవేశపెట్టే విషయమై ప్రభుత్వం, ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించి జాతీయ కార్మిక కమిషన్ సిఫార్సులపై నిర్ణయం చేసిన తరువాత పరిశీలించగలదని కార్మిక శాఖ ఉప మంత్రి శ్రీ బాల గోవిందవర్మ లోకసభలో చెప్పారు.

ప్రావిడెంటుఫండ్ క్రింద ఇచ్చే డబ్బును ఎనిమిది శాతంనుంచి పది శాతానికి పెంచాలని, తద్వారా వచ్చిన అదనపు మొత్తాన్ని నిరుద్యోగ భీమా పథకంవంటి వాటికి వినియోగించాలని కార్మిక కమిషన్ సిఫార్సు చేసి వున్నది.

అజిత్ వాడేకర్

భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఎన్నిక

బొంబాయి, జూన్ 3— జూన్ 23వ తేదీనుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనున్న భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా అజిత్ వాడేకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. వాడేకర్ వయస్సు 30 సంవత్సరాలు.

వాడేకర్‌కు ప్రత్యేగ ఎవరి పేరూ వినరాలేదు. అందుకు బోటీ మాత్రే కెప్టెన్ వట్టాడి నవాబ్ పేరు ఒక్కటే లోగడ వినవచ్చింది. అయితే అనివార్య కారణాల దృష్ట్యా తాను విదేశ పర్యటనలలో పాల్గొనజాలనని వట్టాడి చెప్పినట్టు తెలుస్తున్నది. అయితే దేశంలో జరిగే బోటీలలో ఏ కెప్టెన్ క్రింద అయినా ఆడగలనని ఆయన చెప్పారట.

జపాన్‌కు ఇండియా అభ్యర్థన

టోక్యో, జూన్ 3— తూర్పు బెంగాల్ నుంచి వచ్చే కాందిశీకులకు ఆర్థిక, తదితర సహాయం అందజేయవలసిందిగా జపాన్‌ను ఇండియా కోరినట్టు విదేశాంగ శాఖ వేడిక్కడ తెలియజేసింది.

ఈ లేఖను విన్న జపాన్‌లోని భారత రాయబారి వి. హెచ్. కోల్లో విదేశాంగ మంత్రి శ్రీ కియోసి అయిషికి అందజేశారు.

కిలరావల్ల రెండువేలమంది కాందిశీకుల మృతి

నాడియా జిల్లా మేజిస్ట్రేట్ ప్రకటన

కృష్ణనగర్, జూన్ 3— నాడియా జిల్లాలో కలరావల్ల నేటివరకు కనీసం రెండువేలమంది కాందిశీకులు మరణించారని జిల్లా అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ నేటి రాత్రి చెప్పారు.

నాడియాజిల్లాలో ఇప్పుడు ఆరు లక్షల మంది కాందిశీకులు వున్నారు. ఒకటి రెండు రోజులలో మరి రెండు లక్షలమంది రాగలరని అనుకుంటున్నారు.

24 పరగణాల జిల్లాలాని మాల్డా, బిర్‌భూమ్, బాగన్ ప్రాంతాలలోకూడా కలరావల్ల పలువురు మరణించినట్టు వార్తలు అందున్నాయి.

జమ్మూ సమీపంలో భారీ వర్షం: 12 మంది మృతి

జమ్మూ, జూన్ 3— సరిహద్దు జిల్లా రాజౌరీలోని తిన్నామండి ప్రాంతంలో మే 31 వ తేదీన భారీ వర్షం పడిందని, ఈ సందర్భంగా 12 మందికిపైగా మరణించారని అధ్యంగా అందిన వార్తలు తెలియజేస్తున్నవి.

ఈ ప్రాంతంలో పాంగనిపల్లా నుంచి 12 మృతదేహాలను వెలికితీశారు. అంతేకాక ఆ నదిలో పెక్కు శవములు కొట్టుకొనిపోయినవి.

భారీ వర్షాలు పడిన ప్రాంతంలో విపరీత నష్టం వాటిల్లినదని, వారికి వెంటనే సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదని జిల్లా కలెక్టర్ కమిషనర్ శ్రీ శరత్‌ఘోషల్ పత్రికల వారికి చెప్పారు.

విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు సమస్య

హైదరాబాద్, జూన్ 3— రెండు నెలలనుంచి ఎన్. జి. ఓ. లకు వేతనాలు లేనందువల్ల విద్యార్థులు పరీక్షలకు ఫీజు చెల్లించలేని నేడు విద్యాశాఖ కార్యదర్శి, తెలంగాణా జూనియర్ కాలేజీల, హైస్కూల్ విద్యార్థుల కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ నిరంజన్ ఒక విజ్ఞాపన చేశారు.

హైదరాబాద్‌లో మరొకని అరెస్టు

హైదరాబాద్, జూన్ 3— కన్నడ నాట్యరంగ సంయుక్త కార్యదర్శి శ్రీ దివాకరచెట్టిని నగర పోలీసులు నేటి సాయంత్రం అరెస్టు చేశారు.

నాట్యరంగ తరపున లాటరీ టిక్కెట్లు అమ్మడానికి కోర్టు తనను నియమించినదని దొంగ తీర్మానం చేసినట్టు ఆరోపణ.

హుబ్లీ మేయర్‌గా కొత్త కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

హుబ్లీ, జూన్ 4— హుబ్లీ — ధార్వార్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు కొత్త కాంగ్రెసు కైవసమైనవి.

కార్పొరేషన్ నిన్న సాయంత్రం ప్రత్యేకంగా సమావేశమై మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఎన్నుకొంది.

మేయర్ పదవికి కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. ఎ. ధర్మే పాత కాంగ్రెసు అభ్యర్థిని 25—20 ఓట్ల తేడాతో ఓడించారు.

45 మంది సభ్యులుగల కార్పొరేషన్‌లో కొత్త కాంగ్రెసు బలం 18 మాత్రమే అయితే పాత కాంగ్రెసులో కొంతమంది తమ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు చేయడంవల్ల కొత్త కాంగ్రెసు అభ్యర్థి గెలిచారు.

గౌరవప్రదమైన ఒప్పందం కుదిరేవరకు సమ్మె

రెండు రోజులపాటు జరిగిన ఆంధ్ర ఎన్.జి.ఓ.ల కార్యవర్గం సమావేశంలో ఏకాభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 3—

ఆంధ్ర ఎన్. జి. ఓ. ల సంఘం కార్యవర్గం రెండు రోజుల సమావేశం నేడిక్కడ ముగిసింది

రాష్ట్ర ప్రభుత్వంతో గౌరవ ప్రదమైన ఒప్పందం కుదిరేవరకు సమ్మె కొనసాగించాలని కార్యవర్గం అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో ప్రభుత్వంతో చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి "ముఖ్యమైన నిర్ణయాలు" గైకొన్నట్టు తెలియవచ్చింది. అయితే ఆ నిర్ణయాలను వెల్లడించడానికి ఎన్. జి. ఓ.ల ప్రతినిధి నిరాకరించారు.

సమ్మె పరిస్థితి గురించి ఇక్కడ రెండు రోజులు చర్చలు జరిపిన తరువాత అగ్ర నాయకులు హైదరాబాద్ బయలుదేరి వెళ్ళారు.

ఎన్.జి.ఓ.ల సంఘం కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల అఖిలభారత సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు, జోనల్ కార్యదర్శి శ్రీ కార్నిక్‌లతో పాటు జిల్లా జె.ఫి.ఇ.ల కన్వీనర్లు హాజరైనారు.

తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘంతో కూడా సంప్రతింపులు జరిపిన తరువాత ప్రభుత్వానికి చేయనున్న ప్రతిపాదనలపై తుది నిర్ణయం గైకొంటారు.

రాష్ట్ర ప్రభుత్వంతో గౌరవప్రదమైన ఒప్పందం కుదిరేవరకు నిరవధిక సమ్మెను కొనసాగించాలని ఎన్.జి.ఓ.ల కార్యవర్గంలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం, ప్రాథమికోపాధ్యాయుల సంఘం కార్యవర్గాలు నేటిఉదయంనుంచి చర్చలు కొనసాగిస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్ జె. సి. ఇ. కన్వీనర్ శ్రీ ఇ. వి. రామకృష్ణారావు ఒక ప్రకటన చేస్తూ విన్న కడవలో జరిగిన సంఘటనలను ఖండించారు. కడవలో రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి కారుపై దాడి జరిగినట్టు వార్తలు అందాయి.

అట్టి చర్యలు ఉద్యోగుల ఉద్యమాన్ని అవఖ్యాతిపాలు చేయగలవని ఆయన అన్నారు.

కడపజిల్లాలో గ్రామీణ అభివృద్ధికి కృషి

36 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4— ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి శాఖ గత సంవత్సరంలో కడప జిల్లాలో గణ్యయమైన కృషి చేసింది, సుమారు 1.20 లక్షల ఎకరాలో భూసార రక్షణ కార్యక్రమం అమలు జరిపారు. 36 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టారు.

ఆ ప్రాంతంలో మైనర్ ఇరిగేషన్‌కు లోయలలోని నీరు ఎంతవరకు ఉపయోగపడుతుందో పరిశీలించడం తన కార్యక్రమంలో ముఖ్యమైన విషయం.

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం కడప జిల్లాలో అమలు జరపడం రెండవ సంవత్సరంలో ప్రవేశించింది, రాయలసీమలోను, తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలోను క్షామ పరిస్థితి తొలగించడానికి ఈ కార్యక్రమాలు తలపెట్టారు.

గత సంవత్సరంలో మైనర్ ఇరిగేషన్, భూసార రక్షణ, కమ్యూనికేషన్ అడవుల పెంపకం కార్యక్రమాలకు 59.48 లక్షల రూపాయలు వ్యయంచేశారు. మైనర్ ఇరిగేషన్‌కు 11 లక్షలు. మేజర్, మైనర్ రోడ్ల నిర్మాణానికి 18.25 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. భూసారరక్షణకు 2.5 లక్షలు. అడవుల పెంపకానికి 6.31 లక్షల రూపాయలు వ్యయం చేశారు.

పరంగల్లులో న్యాయకళాశాల

హైదరాబాద్, జూన్ 4— వరంగల్లు, చుట్టుపట్ల ప్రాంతాలలో నివసిస్తున్నవారి ఉపయోగార్థం వరంగల్లు వద్ద సాయంకాలం న్యాయకళాశాల ప్రారంభించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయించింది. 1971 జూన్ నెల నుంచి ఈ కళాశాలను ప్రారంభిస్తారు.

అహమ్మదాబాద్‌లో నల్లురి దుర్మరణం

అహమ్మదాబాద్, జూన్ 3— నగరంలో నిన్న ఉదయం దేవాలయానికి శంకుస్థాపన జరుగుతున్న సందర్భంలో పైనుంచి మట్టి పడడంతో 20 అడుగుల లోతున వున్న నల్గురు మరణించారు. మరణించిన వారిలో ఒక స్త్రీ కూడా వుంది.

ఒక వ్యక్తి గాయపడ్డారు.

సహాయ కార్యాకార్యక్రమాలకు అక్కడకు అగ్నిమాపకదళం వెళ్ళింది.

భారతీయ గ్రామాలపై పాక్ సేనల కాల్పులు

ఒకనికి గాయాలు

కలకత్తా, జూన్ 3— కూచ్‌బెహార్ జిల్లాలోని నాలు భారతీయ గ్రామాలపై ఒన్న పాకిస్తాన్ సేనలు సరిహద్దు ఆవలి నుంచి కాల్పులు జరుపగా ఒకరు గాయపడినట్టు ఇక్కడకు వర్తమానం చేరింది.

వందలాది ప్రజలు తమ ఇళ్ళను విడిచి పారిపోయారు.

గత నాల్గు రోజులుగా ఆ గ్రామాలపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరుపుతున్నారు.

తూర్పు బెంగాల్ సరిహద్దు గ్రామ గోల్పారాలోని సోనాహాట్, దానిచుట్టు ప్రక్కల ప్రాంతాలపై కడచిన రాత్రి అంతా పోలీసులు కాల్పులు జరిపినట్టు అధికారిక వార్తలు అందాయి.

శరణార్థుల పిల్లల దుస్థితి

న్యూయార్క్, జూన్ 3— అంతర్జాతీయ సహాయం ఎంత ఉదారంగా అందుతున్నా దేశంలో తలదాచుకొన్న తూర్పు బెంగాల్ కాందిశీకులలోని దుర్భరులు— ముఖ్యంగా అయిదేళ్ళలోపు పిల్లలు. వారిని తలుపు అదుకొనడం కష్టమని కాందిశీకశిబిరాలలో పర్యటించిన నిపుణుల బృందం అభిప్రాయపడింది.

కాందిశీకుల విషయంలో సహాయం చేయవలసిందని సమితి కార్యదర్శి ఉథాంట్ తన ఇండియా విజ్ఞప్తి చేసింది. ఆ విజ్ఞప్తిని పురస్కరించుకొని సమితి కాందిశీకుల కమిషనర్ సిబ్బంది పరిశీలన జరిపింది.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మదురై పయనం

మద్రాసు, జూన్ 3— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇక్కడ అయిదు గంటలు ఆగిన తరువాత మదురై వెళ్ళారు.

ఆయన మదురైనుంచి 11వ తేదీన ఇక్కడకు తిరిగి వస్తారు.

తంతి తపాల శాఖ

విజయవాడలోని సి.టి.ఓ. బిల్డింగ్ ఎక్స్‌టెన్షన్ చేయుటకు సీల్డుఅయిటెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్, (పి&టి) హౌస్ నెం. 3-4-847, బరకత్‌పురా, హైదరాబాద్—27 (ఆం.ప్ర) వారిచే కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 1,35,595/— టెండరు ఫారములు ఒకటికి రు. 10/—చొప్పున 17-6-71 వరకు లభించును. ఇతర వివరములకు 2-6-71 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

Davp-710 (166)/71

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

శ్రీ చింతలపాటి బాపిరాజు సంస్కృత కళాశాల — ఏలూరు—అగ్రహారము.

తి. 15-6-1971 వ తేదీన ఈ కళాశాల తిరిగి తెరువబడును. విద్యాప్రవీణ, భాషాప్రవీణ తరగతులకు శిక్షణ ఈయబడును. పై తరగతులలో చేరుటకు, ఓ. ఎస్. ఎస్. ఎల్. సి. లేక ఓ. ఎస్. సి. లేక సమానమైన ఎంట్రెన్సు, లేక ఆంధ్రా యూనివర్శిటీవారి అడ్మిషన్ టెస్టు ప్యాసయి యుండవలెను.

ఇట్లు,
ప్రిన్సిపాల్

వైద్యము

ఉబ్బస రోగులకు మ్యాగ్నిరకార్తి జూన్ 8, 9 మంగళ, బుధవారము క్రింది సెంటర్లలో హైదరాబాదు చేపట్టబడు ఇచ్చెదము.

1) విజయవాడ: R. T. C. బస్సుస్టాండు ఎదుట, హోటల్ నవయుగలో.
2) గుంటూరు: బస్ సినిమాహాలు ఎదుట న్యూ శాంతి భవనములో.
3) నరసరావుపేట: కాలాకా అప్రీసు ఎదుట శ్రీనివాస లాడ్జిలో.
4) కొవ్వూరు: రైల్వేస్టేషను రోడ్డు. అశోకా లాడ్జిలో.

డాక్టరు S. K. వలీ,
పోటుమామిక్స్, రిజిస్టరు నెం. 413.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 23

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1971 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well-qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 × 10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1st January, 1964 and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 6 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 5th July, 1971 (10th July, 1971 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 2 permanent. Posts at S. Nos. 3 and 10 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 1, 5 and 14 temporary but likely to be made permanent. Posts at S. Nos. 4, 7, 8, 9, 11 and 13 temporary but likely to continue indefinitely. Post at S. No. 6 temporary but likely to continue on year to year basis. Post at S. No. 12 temporary but likely to continue.

Two posts at S. No. 7, one immediate vacancy at S. No. 10 and posts at (i), (ii) and one of the three posts at (viii) of S. No. 14 reserved for Scheduled Castes candidates. Post at (v) of S. No. 14 reserved for Scheduled Tribes candidates. If suitable candidates belonging to Scheduled Castes/Scheduled Tribes are not available, all the above posts except one of the two reserved posts at S. No. 7 to be treated as unreserved.

Post at S. No. 12 reserved for Scheduled Tribes candidates failing which for Scheduled Castes candidates. Only Scheduled Tribes/Scheduled Castes candidates need apply for this post.

1. One Chief Scientist, Headquarters, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 2000—100—2500 (likely to be revised upwards). Age preferably below 55 years. Qualifications essential (i) High academic qualification in any branch of Physical Sciences or Technology. (ii) Outstanding contribution in development and research in any branch of Physical Sciences or Technology with published papers, and requisite experience of guiding work in the field. (iii) Adequate capacity to coordinate work of research and development establishments. (iv) Requisite administrative ability and experience in a responsible capacity connected with scientific and technical institutions and research and development establishments.

2. One Technical Director (Engineering & Metallurgy), Tariff Commission, Bombay, Ministry of Foreign Trade. Pay Rs. 1100—50—1400. Age between 30 and 45 years. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree in Electrical or Mechanical Engineering or Metallurgy of a recognised university or equivalent. (ii) About five years' experience in a responsible technical post under Government or in a private concern. (iii) Knowledge of methods of production of engineering stores.

3. One Assistant Engineer (Mechanical), Department of Lighthouses & Lightships, Ministry of Shipping & Transport. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: Degree in Mechanical Engineering of a recognised university or equivalent. Or (i) Diploma in Mechanical Engineering of a recognised institution. (ii) About seven years' experience in Mechanical Engineering.

4. One Assistant Executive Engineer (Civil), Department of Lighthouses & Lightships, Ministry of Shipping & Transport. Pay Rs. 400—40—450—30—600—35—670 — EB — 35 — 920. Age 30 years and below. Qualifications essential: Degree in Civil Engineering of a recognised university.

5. One Senior Scientific Officer, Grade II, Fire Adviser's Office, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Second class degree of a recognised university or equivalent. (ii) Graduateship or Associate Membership of the Institution of Fire Engineers, London or equivalent qualification. (iii) About two years' experience in a responsible capacity in Defence/Civil Fire Service Organisation or equivalent.

6. One Reader in Economics, Indian Cooperation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 700—40—1100 plus special allowances as admissible in Nepal. Age 45 years and below. Qualifications essential (i) Second class Master's degree in Economics of a recognised university with about eight years' experience of teaching Economics of which at least three years should be at the post-graduate level. (ii) Specialisation in Monetary Economics.

7. Three Deputy Directors, Computer Centre, Department of Statistics, Cabinet Secretariat, New Delhi. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Statistics or in Mathematics/Economics/Commerce with Statistics as one of the papers of a recognised university, or Degree of a recognised university with Mathematics or Statistics or Economics as a subject plus a recognised diploma obtained after at least two years' post-graduate training in Statistics. (ii) About five years' experience of statistical/data processing work including about three years' experience in programming/systems design on an electronic computer.

8. One Research Officer, Department of Personnel, Cabinet Secretariat. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—920. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Statistics, Mathematics / Economics / Commerce (with Statistics) of a recognised university or equivalent. Or Degree of a recognised university or equivalent with Mathematics/Statistics/Economics as a subject plus a recognised two years' post-graduate diploma in Statistics. (ii) About three years' experience in investigation and interpretation of economic and/or statistical data.

9. One Section Officer (Technical) for Mechanical Tabulation Work, Directorate of Economics & Statistics, Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Agriculture). Pay Rs. 325—15—475—EB—30—575. Age 30 years and below. Qualifications essential (i) Degree with Statistics/Mathematics/Economics/Commerce of a recognised university or equivalent. (ii) About three years' experience of operating mechanical tabulation equipment (punch cards) and of planning and supervising work on such equipment in a Government office, recognised institute or a business concern of repute.

10. Three (One Immediate plus Two Likely) Regional Directors, Grade IV/Deputy Regional Directors/Assistant Insurance Commissioners, Employees' State Insurance Corporation. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Relaxable for Government servants and employees of the Corporation. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) About five years' experience in a responsible capacity in a Government or quasi-Government organisation/corporation/Government undertaking/local body or in a scheduled bank.

11. One Extension Officer (Farmer's Training), Directorate of Extension, Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Agriculture). Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree in Agriculture of a recognised university or equivalent. (ii) About three years' experience in a responsible capacity in the Department of Agriculture or Community Development under the State or Central Government preferably on agricultural extension work.

12. One Assistant Technical Adviser/Food and Nutrition Extension Officer, Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Food). Pay Rs. 400—40—600—50—950. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Organic Chemistry/Bio-Chemistry, or degree in Food Technology/Chemical Engineering of a recognised university or equivalent. (ii) About three years' research and/or practical experience in the field of food processing, food technology, nutrition and applied nutrition.

13. One Superintendent of Fisheries, Department of Agriculture, Government of Tripura. Pay Rs. 300—30—510—EB—30—750—EB—30—900. Age 35 years and below. Qualifications essential (i) Degree in Science of a recognised university or equivalent with Zoology as a subject. (ii) Certificate of training in Fisheries Science. (iii) About three years' experience of research and/or field work in a fisheries department.

14. Eleven Junior Specialists, One Each in the speciality of (i) Anaesthesiology, (ii) Opthalmology, (iii) Radiology, (iv) Microbiology, (v) E.N.T. and (vi) Skin & V.D., Two in (vii) Obstetrics & Gynaecology, and Three in (viii) Surgery, Health & Family Planning Departments,

గిద్దలూరు తాలూకాలో దుర్భిక్ష పరిస్థితులు

మంచినీరు చాడా దొరకక ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గిద్దలూరు, జూన్ 4—

ఒంగోలు జిల్లా గిద్దలూరు తాలూకాకు చెందిన రాచెర్ల, కొమరోలు, గిద్దలూరు, పూసలపాడు, అర్దవీడు ఫిర్కాలలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినట్టు తెలియవచ్చినది.

గత సంవత్సరం అక్టోబరు, నవంబరు నెలలో బొత్తిగా వర్షంపడని కారణంచేత ప్రస్తుతం ఎల్లుగ్రామాలలోని బావులలో నీరు అడుగంటి, త్రాగడానికి మంచి నీరు కూడా లభ్యంకావడం లేదు.

హరిజనుల పరిస్థితి మరీ దుర్భరంగా వున్నది. తమ వాడలలో బావులు లేక కాని, నీరు లేక కాని గ్రామ మధ్యం వున్న బావులకు మంచినీటికి వెడితుంటే అగ్రవర్ణాలవారు అటకాయిస్తున్నారని తెలుస్తున్నది.

పోయి సంవత్సరం కొన్ని గ్రామాలలో రెండు బావులను త్రవ్వించారు. అక్కడ కూడా నీటి ఎద్దడి తీరలేదు. కారణం— ఇంతవరకు ఆ బావులలోని నీరు తోడడానికి వచ్చిన యంత్ర పరికరాలను ఆమర్చకపోవడమే. తాలూకా కేంద్రమయిన గిద్దలూరులో కూడా ఇదే పరిస్థితి.

నగరంలో ఒక్కన పీర బావిడి ముందు త్రవ్వించిన రెండు రిగ్గు బావులు వేల రూపాయలు వెచ్చించి, యంత్రసామగ్రి అమర్చనికారణాన ప్రజల అవసరాలను అవి తీర్చలేకుండా వున్నాయి. ఈ రెండు బావులకు తగిన హంగులుచేస్తే పట్టణంలోని దక్షిణ ప్రాంతపు నీటి అవసరాలన్నీ తీరిపోతాయి.

మరికొన్నాళ్ళు గడిస్తే, పిలల చిలిపి చేష్టలవల్ల, సగిలిటి వదలడంవల్ల ఈ బావుల గొట్టాలు రాళ్ళు రువ్వడంతో పూడిపోయే ప్రమాదంకూడా లేకపోలేదని అనుకొంటున్నారు.

గ్రామ శుంఠాలని శుంఠలలో నీరు ఎండిపోవడంచేత ఎక్కువులకుకూడా త్రాగు నీరు దొరకడమే కష్టమైపోయినది.

కొన్ని వరిగ. కొర్ర మొదలైన వైద్లు గత సంవత్సరం దెబ్బతినిపోవడంతో పశు గ్రాసానికి కష్టమైపోయి ది

నల్లమల కొండలకు వెళ్ళి గడ్డిని తెచ్చుకొందామా అంటే అక్కడికూడా గడి బాగా పడలేదు.

మోటబావులలో పయోధం నీరు అడుగు పడడంతో విద్యుచ్ఛక్తి వేయించుకొన్న రైతులు మినిమం బిల్లులను చెల్లించలేక అవస్థలు పడుతున్నారు.

అరకొటాటున వివసిస్తూ,కూపు పనులమీద ఆధారపడి జీవనంచేసే పేదవర్గాలు, కూపు పనులు ప్రారంభం కాకపోవడంలో కడగండ్లకు గురవుతున్నారు.

ఈ పరిస్థితులలో ప్రజలు ముఖ్యంగా పేదవర్గంవారు వేరు గత్యంతరంలేక, తమ పశువులను తోలుకొని పిల్లపాపలతోపాటు నల్లమలవంటి మారుమూల ప్రాంతాలకు వలస పోతున్నారు.

మరి ఎక్కువ రోజులలో పడును అయ్యే వర్షాలు పడక, పిత్తనం పడకపోతే, సామాన్య రైతులకు కూడా ఇటి దుస్థితే సంభవించవచ్చునని భీతి కలుగుతున్నది.

ఈ స్థితిలో ప్రభుత్వం తక్షణమే కరవు పనులను ప్రారంభించి ప్రజలను ఆదుకొనకపోతే పరిస్థితి మరీ దుర్భరం కాగలదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

హిందూపురం : జవహర్ లాల్ నెహ్రూ ఏ వర్ధంతిని పురస్కరించుకొని ఇటీవల ఇక్కడి బాపూజీ కళాని కేతన్ సభా భవనంలో ఒకేతన్ ప్రెసిడెంటు శ్రీ అర్యనారాయణ వర్మ అధ్యక్షతన సభ్యులు సమావేశమై పండిట్ జీ స్మృతికిని తాళులను సమర్పించారు.

విశాఖపట్నంలో కొత్త సినిమా థియేటర్ ప్రారంభోత్సవం

ప్రముఖ సినీనటుడు శ్రీ ఎస్. వి. రంగారావుచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 4 — ఇక్కడ కొత్తగా నిర్మించిన సినీ థియేటర్ పరమేశ్వరీ ఎక్సర్ ప్యాలెస్‌ను ప్రముఖ సినీ నటుడు శ్రీ ఎస్. వి. రంగారావు దీన్ని ప్రారంభోత్సవంచేశారు. జిల్లా రెవెన్యూ అసిస్టెంట్ కె. పురుషోత్తం నాయుడు సినీ ప్రొజెక్టరుకు స్విచ్ ఆన్ చేశారు.

సభలో జిలా కలెక్టర్ శ్రీ ఎస్. ఎన్. అయంట ప్రసంగిస్తూ పరమేశ్వరీ ఎక్సర్ ప్యాలెస్‌ను డీలక్స్ థియేటర్‌గా నిర్మించినందుకు హర్షం వ్యక్తపరిచారు. థియేటరు భాగస్తులు శ్రీ మల్లా యార్యనారాయణ, తదరం రామునాయుడు, కొణతాల జగ్గారావులకు అభినందనలు తెలిపారు. సినీనటుడు శ్రీ ఎస్. వి. రంగారావు మాట్లాడుతూ రోజురోజుకు అభివృద్ధిచెందుతున్న విశాఖపట్నంలాంటి నగరంలో అధిక సంఖ్యలో సినిమా థియేటర్లు నిర్మించవలసిన అవసరం వున్నదన్నారు. విశాఖపట్టణం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నాగి సీతారామరాజు, పట్టణ మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ జి. పి. రమణ, అదితర ప్రముఖులుకూడా ఉపన్యసించారు.

జెట్టు కార్మిక సంఘం భవన ప్రారంభోత్సవం

రాజమండ్రి, జూన్ 4— జెట్టు కార్మికుల సంక్షేమంకోసం నిర్మించిన ప్రావిడెంట్ ఫండ్, వైద్య సౌకర్యాల బిల్లు ఇప్పుడు అసెంబ్లీ పరిశీలనలో వున్నదని, దానిని త్వరగా రూపొందించవలసినదని కొరుతూ ఆందోళన ప్రారంభించవలసినదని జెట్టుకార్మికులకు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తోళ్ళపల్లి సత్యనారాయణ నిన్న ఇక్కడ జరిగిన సభలో విజ్ఞప్తి చేశారు.

35 వేల రూపాయల ఖర్చుతో ఇక్కడ నిర్మించిన పట్టణ జెట్టు కార్మికుల సంఘ కార్యాలయం మూతిని భవనానికి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు

ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ తోళ్ళపల్లి సత్యనారాయణ ప్రసంగిస్తూ జెట్టు కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పనుసమస్యలను ప్రస్తావించారు జెట్టు కార్మికులు తమ ఆందోళనను ఇక్కడి నుంచే ప్రారంభిస్తారన్న అశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాజమండ్రి జెట్టు కార్మిక సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ పి. అరుణ సంఘ ప్రథమ అధ్యక్షుడు శ్రీ పి తాతారావు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ 1941 వ సంవత్సరంలో అరుగురు సభ్యులతో ఈ సంఘాన్ని ప్రారంభించడం జరిగిందని. ఇప్పుడు సంఘం సభ్యత్వం సంఖ్య 1250కి పెరిగిందని అన్నారు.

సభకు సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. అప్పల స్వామి అధ్యక్షతవహించారు.

సభలో శ్రీయుతులు రౌతు తాతారావు, తాతారావు, చెక్కా వీరభద్రరావు కొప్పూరి నాగిరెడ్డి (వర్తకులు) సంఘ అగ్నైజింగ్ సెక్రటరీ శ్రీ యు. బ్రహ్మానందం ప్రసంగించారు సంఘ కార్యదర్శి శ్రీ అప్పు స్వామి వందనసమర్పణచేశారు.

విదేశాలకు వెళ్ళే వారికి హిందూపురంలో పిడోక్లు

హిందూపురం, జూన్ 4—

స్థానిక భారత్ ఫైనాన్షియర్స్ డైరెక్టర్లు సర్వశ్రీ కె. ఎ. కృష్ణమూర్తి, శివేంద్రన్, బార్టర్డు అకౌంటెంట్ ఎ. సత్యనారాయణ 35 రోజులపాటు సహధ్యాన పర్యటనకై గత నెల 31 వ తేదీన బయలుదేరి వెళ్ళి సందర్భంగా స్థానిక కాక్ మర్చంట్స్ అసోసియేషన్ రోటరీ క్లబ్బు, యూత్ రిక్రియేషన్ క్లబ్బు, భారత్ ఫైనాన్షియర్స్ విడివిడిగా పలుచోట్ల జరిపి ఆ ముగ్గురికి పిడోక్లిచ్చారు.

ఇంటర్నేషనల్ హ్యూమానిటేరియన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు ఈ ప్రసంగ పర్యటనను ఏర్పాటు చేశారు.

హిందూపురం : పశ్చిమగోదావరి జిలా తణుకుకు చెందిన "మధుర భారతి" శ్రీమతి జి. సత్యవతి భాగవతారిణి స్థానిక ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో దేవాలయ కార్యనిర్వాహకవర్గ ఉద్యోగి అర్యవైశ్య సంఘం వారి సంయుక్త ఆధ్వర్యాన హరికథా సప్తాహం జరిపారు.

హైదరాబాద్‌లో జరిగిన అఖిల భారత తెలుగు రచయితల మహాసభలో కార్యదర్శి నివేదిక చదువుతున్న శ్రీ బోయకూచి సాంబశివరావు వేదికపై సభాధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి డాక్టర్ ఎస్. భగవంతం ప్రభృతులు ఆసీనులై వున్నారు

కర్నూలులో పికెటింగ్ చేస్తున్న 54 మంది ఉద్యోగుల అరెస్టు

రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో ప్రదర్శనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జూన్ 4 — గెజిటెడ్ ఆఫీసరు పనిచేయనీయకుండా పికెటింగ్ జరిపినందుకు, రెండు ప్రభుత్వ కార్యాలయాలలో టెలిఫోన్ వైర్స్ తొలగించినందుకునుమారు 54 మంది సమ్మెచేస్తున్న ఉద్యోగులను నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

అరెస్టు చేసినవారిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచినప్పుడు, వారిని జామీనుపై విడుదల చేయడానికి మెజిస్ట్రేట్ నిరాకరించి, అయిదవ తేదీవరకు రిమాండ్‌కు పంపించారు

ఏలూరులో 9 మంది ప్రభుత్వోద్యోగుల అరెస్టు

టెలిఫోను సంబంధాలు పాడుచేశారని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, జూన్ 4 — మూవరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ బి.) కార్యాలయంలోని టెలిఫోను సంబంధాలు తెగగొట్టారన్న ఆరోపణపై తొమ్మిదిమంది సమ్మెచేస్తున్న ప్రభుత్వోద్యోగులను, త్రియివర్గాను కడప పట్టణపోలీసులు నిన్న అరెస్టు చేశారు. భారత శిక్షాస్మృతిలోని 148, 147, 452, 421 సెక్షన్లక్రింద వీరిని అరెస్టు చేశారు.

పని చేస్తున్న ఉద్యోగుల వద్ద పికెటింగ్ జరపడానికి ఆక్రమంగా ఆయన కార్యాలయంలోకి ప్రవేశించినట్టు కూడా ఆరోపించారు.

అరెస్టు చేసిన తొమ్మిది మందిని నిన్న సాయంత్రం జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు.

వేములవాడ సమితి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, జూన్ 4 — కరీంనగరం జిల్లా వేములవాడ పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం మొన్న సమితి ప్రెసిడెంటు శ్రీ భగవంతరావు అధ్యక్షతన జరిగినది.

సమ్మె జరుపుతున్న ఎన్. జి. ఓ. ల కోర్కెలను పరిశీలించి వారితో పరిష్కారానికి రావలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా వీరు తీర్మానించారు.

ప్రభుత్వం కార్యకలాపాలు స్థంభించిన దృష్ట్యా వెంటనే వారితో పరిష్కారానికి రావలసినదిగా సమితి విజ్ఞప్తి చేసినది.

ఉద్యోగుల సమ్మెకు అధికార్ల సానుభూతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, జూన్ 4 — రాష్ట్ర జె.సి.ఇ అదేశానుసారం కాళహస్తి తాలూకా ప్రభుత్వ ఉద్యోగులు 30 మంది తాలూకా ఎన్.జి.ఓ.ల సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. మహబూబ్ నాయకత్వాన తాలూకా ఆఫీసు వద్ద మొన్న పికెటింగ్ చేశారు. కాళహస్తి తాలూకా తహసిల్దారు ఆఫీసులో ప్రవేశించే వారు వీరు నినాదాలు చేసి గెజిటెడ్ ఆఫీసర్లు కూడా సమ్మెలో పాల్గొని ప్రభుత్వం యంత్రాంగాన్ని స్తంభింపచేయవలసిన కోరారు.

ఎన్. జి. ఓ.ల పట్ల తమకు సానుభూతి వున్నదని, తమ జీతం కూడా తీసికోలేదని, రెవిన్యూ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులలో మాటాడి తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమ్మెలో న్యాయమైన కోర్కెలను అంగీకరించవలసినదని పానుగంటి కాళహస్తి తాలూకా గెజిటెడ్ ఆఫీసర్లు మొన్న తమ జీతాలను తీసికోలేదు.

నర్సీపట్నంలో ఊరేగింపు

నర్సీపట్నం, జూన్ 3— నర్సీపట్నంలో సమ్మెచేస్తున్న ఉద్యోగులు నిన్న ఊరేగింపు జరిపారు. సమ్మెకు సత్వరపరిష్కారం కనుగొనాలనికోరుతూ ఎ. జి. ఓ.ల ప్రతినిధి సబ్-కలెక్టర్‌కు ఒక మెమోరాండం సమర్పించారు.

రిలే నిరాహారదీక్షలో శ్రీయుతులు సింహాచలంపాత్రుడు, పి. వి. ఎన్. ప్రకాశరావు, ఎం. శ్రీరామమూర్తి, వి. రామచంద్రరావు పాల్గొన్నారు.

కావలి

సమ్మె చేస్తున్న ఉద్యోగులు జిల్లా వ్యవసాయ కార్యాలయం, సాయిల్ కన్సర్వేషన్ ఆఫీస్, కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫీస్ ముందు మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ప్రదర్శనలు నిర్వహించారు.

జూన్ ఒకటవ తేదీన అరెస్టు చేసిన 152 మందిని నిన్న బేషరతుగా విడుదల చేశారు.

తుని

తుని, జూన్ 3— ఎన్. జి. ఓ. లు. మున్సిపల్ సిబ్బంది, జూనియర్ కాలేజీ పాఠశాలల టీచర్స్ బృందం తాలూకా ఆఫీసు ఎదుట రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

ఈ దీక్షలో శ్రీయుతులు ఎన్. తలపతి రావు, పి. సి హెచ్. సత్యనారాయణమూర్తి, ఎల్. పురుషోత్తం, కృష్ణమాచార్యులు. ఆకెళ్ళ వేంకటరావు ప్రభృతులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి వెనుకబడిన జాతులవారి సభ

భీమవరం, జూన్ 4 — పశ్చిమ గోదావరి జిల్లా వెనుకబడిన తరగతుల మహా జనసభ మొన్న ఇక్కడ జరిగినది.

వెనుకబడిన జాతుల కుటుంబాలవారికి కూడా ఇండ్లస్థలాలను మంజూరు చేయవలెనని వీరు ప్రభుత్వానికి సూచించారు.

శ్రీ గూడూరి రంగారావు అధ్యక్షులు. శ్రీ కేతబోయిన భాగేశ్వరరావు కార్యదర్శి, మరి 21 మంది కార్యనిర్వాహకవర్గం సభ్యులను ఎన్నుకొన్నారు.

పల్లెలు-బస్తీలు

భీమవరం : స్థానిక కళ్యాణి కళాసమితి ఆధ్వర్యాన మొన్న శ్రీ మంచిరాజు సత్యనారాయణమూర్తి గాత్రకచేరి జరిగినది. శ్రీ చదలవాడ సత్యనారాయణ వాయులీనం, శ్రీ తదంవాడ సుబ్బారావు మృదంగంతో సహకరించారు. ఈ సందర్భంగా డాక్టరు వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి శ్రీ నండూరి సుబ్బారాయుడు సభ్యులుగత సంవత్సరం నుంచి ఇచ్చిన సహకారానికి తమ కృతజ్ఞతలను తెలిపారు.

వీరవాసరం : "పద్మశ్రీ" ఎన్. టి. రామారావు సాంస్కృతిక సంఘంవారు శ్రీ రామారావు 49 వ జన్మదినోత్సవాన్ని మొన్న జరిపారు. అధ్యక్షులు శ్రీ కోలా సుబ్బారావు స్వాగతం పలికారు. శ్రీ రామారావు గుణగణాలు, వ్యక్తిత్వం, సాంఘిక సేవలు, నటనా జీవితాన్ని గురించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ వెంకట్ వందన సమర్పణం కావించారు.

కణేకల్లు : పంచాయతీ సమితిలోని ఆవుందట్ల గ్రామం కాంగ్రెస్ ఇటీవల ఖిల వర్తక అసోసియేషన్ కేంద్రానికి సర్పంచ్ శ్రీ కటారి రామన్న అధ్యక్షతన జరిగిన సభలో సమితి అధ్యక్షులు శ్రీ వయ్యూరు రామన్న ప్రారంభోత్సవం చేశారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎం. మొహిద్దీన్ ఉపన్యసించారు.

తాడేపల్లిగూడెంలో వర్తక ప్రముఖుని షష్ట్యబ్ది ఉత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జూన్ 4— స్థానిక ప్రముఖ వర్తకులు, గీతా ప్రచారకులు శ్రీ ఆలపాటి శ్రీరామమూర్తి షష్ట్యబ్దిపూర్తి ఉత్సవం మొన్న ఇక్కడ జరిగినది. ఈరోజే గింపు పిదప ఆయన సంతానం పాదపూజ చేశారు.

బహిరంగ సభకు పురవాలకసంఘ అధ్యక్షులు, వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ తులి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీ తుమ్మల పల్లి సత్యనారాయణమూర్తి సభను ప్రారంభించారు.

మిత్రులు, బంధువులు శ్రీ శ్రీరామమూర్తి పుష్పమాలాలంకృతులను చేసి, ఆయన ఆధ్యాత్మికచింతనను ప్రశంసించి, గీతాప్రచారానికి భవన నిర్మాణావశ్యకతను వివరీకరించారు.

సభలో సర్వశ్రీ విశ్వనాథ జగన్నాథ మహాపాత్రి, శాంతి శ్రీలోత్సవకవి, సంస్కృతాంధ్రాల అవశ్యకత గురించి ప్రసంగించారు. స్థానిక ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ చక్కా అప్పారావు, శ్రీ చలంపర్ల గుప్తేశ్వరరావు ఉపన్యసించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎం వాగేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ మామిడి వెంకటేశ్వరరావు సందేశాలను చదివారు.

శ్రీ ఆకాశవు అప్పల నరసింహమూర్తి వందన సమర్పణం చేశారు.

అంతకు ముందురోజున శ్రీ శ్రీరామమూర్తి దంపతులు కవివండిత సన్మానం చేశారు.

పేదలకు, అనాథలకు అన్నదానం, వస్త్రదానం చేశారు.

తిరుపతిలో త్వరలో ఇండస్ట్రియల్ గిల్డ్

తిరుపతి, జూన్ 3 — తిరుపతిలో త్వరలోనే ఇండస్ట్రియల్ గిల్డ్ ఒక దానిని నెలకొల్పనున్నట్లు ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల సంస్థ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎం. రత్నం చెప్పారు.

50 పైగా సర్వీసింగ్, లేదా తయారీ యూనిట్స్‌కి అవకాశం కల్పిస్తాయని. సాంకేతిక శిక్షణపొందిన వారికి. అనుభవంకలిగిన వారికి అవకాశమిస్తారని ఆయన చెప్పారు.

లఘుపరిశ్రమల సంస్థ. షెడ్స్ నిర్మించి నీటిసౌకర్యం, విద్యుత్ సరఫరా కల్పిస్తుందని ఆయన వివరించారు.

ఉత్పత్తుల మార్కెటింగ్‌కు కూడా కార్పొరేషన్ సహాయం చేస్తుందని ఆయనచెప్పారు.

బ్యాంకులు బుణ సహాయం చేస్తాయి. ముడి వస్తువులు, ఇతర వస్తువులు దాచుకొనడానికి సమష్టి గోడౌన్ ఒకటి నిర్మిస్తారు.

ఇటు వంటివి రాష్ట్రంలో ఇది రెండవదని, మొదటిది హైదరాబాద్‌లో వున్నదని ఆయన చెప్పారు. తిరుపతి వద్ద స్థలం కేటాయించడంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సహకరిస్తారని ఆయన చెప్పారు.

కడపలో నేత్ర వ్యాధి

కడప, జూన్ 3— కడపలో క్యాటిరాక్ కనెక్టివిటాస్ అనే కొత్తరకం నేత్రవ్యాధి వ్యాపించిందని అసిస్టంట్ సూపరింటెండెంట్ డాక్టరు వెంకట్రామరెడ్డి చెప్పారు.

తమ వద్దకు ఇంతవరకు నలభై మంది రోగులు చికిత్స కోసం వచ్చారని, ఈవ్యాధి మద్రాసు నుంచి ఇక్కడకి వ్యాపించి వుండవచ్చునని ఆయన చెప్పారు.

సాగర్ ఎడమకాల్వకు నీరు

15 వ తేదీకే వదలవలెనని హుజూర్‌నగరు తాలూకా రైతు సంఘం అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హుజూరునగరు, జూన్ 4—

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు ఈ నెల 15 వ తేదీనాటికే నీటిని వదలవలెనని నల్లగొండ జిల్లా హుజూరునగరు తాలూకా ఆయకట్టు రైతు సంఘం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

హుజూరునగరు తాలూకా నాగార్జునసాగరు ఆయకట్టు రైతుసంఘం కార్యవర్గం సమావేశం సమితి ప్రెసిడెంటు శ్రీ కె. ఓంకారం అధ్యక్షతన మొన్న జరిగినది.

ప్రభుత్వం లోగడ జులై 15 వ తేదీకి సాగరు నీరు, ఎడమ కాల్వలను తెరవనున్నట్టు ప్రకటించినది.

ఎడమ కాల్వ కింద ప్రస్తుతం దాదాపు రెండు లక్షల ఎకరాల ఆయకట్టు ప్రాంతమైన హుజూరునగరు తాలూకాలోని భూములు చదునుగా లేనట్టివి. నిరంతరం కృషి సల్పుతున్న వేలాది ఎకరాలు చదునుకట్టు కట్టవలసి వున్నది.

ప్రభుత్వం ప్రకటన ప్రకారం నీరు పదిరోజే అచ్చుకట్టు కట్టిన భూములలో నాట్లు పెట్టడం బాల అలస్యమై పరిపైరు అనేక రోగాలకు గురయి పంటలు దెబ్బతింటాయి.

పైగా, కొత్తగా భూములను సాగుచేసి కోవడానికి అవలు పీలవడదు.

మెట్ట పైరులు వేసుకుందామనుకున్నా వర్షాలకు - కాల్వలకు భూములు తూలావట్టి పీటిమయమైపోతాయి.

అందువలన కొత్తగా భూములను చదును కట్టు చేసినట్టు పెట్టడానికి, తెగుళ్ళనుంచి కొంత రక్షణకు సకాలంలో కనీసం జూన్ 15 వ తేదీనాటికి సాగరు జలాలు వదలాలని ఆయకట్టు రైతుసంఘం తీర్మానించింది.

తాలూకాలోని 26 వేల ఆయకటుదార్లకు వార్షిక సభ్యత్వం రూపాయిగా నిర్ణయించి సభ్యులుగా చేర్పించి, గ్రామ స్థాయినుంచి అన్ని రంగాలకు ప్రభుత్వం అలక్ష్యం చేసిన పనులను పూర్తికావించు కోవడానికి వీరు నిర్ణయించారు.

సాగులాయికి ప్రభుత్వం భూములను ఆయకట్టులో చేర్పించి, భూమి లేని నిరుపేదలకు పట్టాలివ్వవలెనని కూడా ప్రభుత్వాన్ని వీరు అర్థించారు.

కడపలో నేత్ర వ్యాధి

కడప, జూన్ 3— కడపలో క్యాటిరాక్ కనెక్టివిటాస్ అనే కొత్తరకం నేత్రవ్యాధి వ్యాపించిందని అసిస్టంట్ సూపరింటెండెంట్ డాక్టరు వెంకట్రామరెడ్డి చెప్పారు.

తమ వద్దకు ఇంతవరకు నలభై మంది రోగులు చికిత్స కోసం వచ్చారని, ఈవ్యాధి మద్రాసు నుంచి ఇక్కడకి వ్యాపించి వుండవచ్చునని ఆయన చెప్పారు.

విపణివీథి

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 4—

వెండి 1 కిలోగ్రాము	685.00
10 గ్రాములు	5.70

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	440.00
పాలకొల్లులో	400.00
అమలాపురంలో (చిన్నవి)	400.00

మద్రాసు మార్కెట్టు

(టెలిఫోన్)

మద్రాసు, జూన్ 4—

వేరుశనగపప్పు	138.00
వేరుశనగగింజ	375.00
వేరుశనగపిండి	35.50
ఆముదం నూనె	320.00

ఆకాశవాణి

ఆదివారం, జూన్-6

విజయవాడ

ఉ॥ 7.30 అమరవాణి, ధర్మాధర్మాల సంప్రశ్న - మన ఇతిహాసాల చిత్రణ - రామాయణంలో; ప్రసంగం: జి. సుబ్రహ్మణ్యం. 8.30 బొమ్మరిల్లు, ధర్మగంట-నాటిక 11.45చిత్రతరంగిణి మ॥ 2.01 హరిత్యాగ కథకర రామనరసింహశాస్త్రి అంబటిపూడి శ్రీరామమూర్తి; వయోలిన్, కె మునిరాజు: మృదంగం. 3.00 సంక్షిప్త శబ్దచిత్రం, సా॥ 6.15 భక్తి మీరాబాయి - హరికథ కాలక్షేపం. బి శివరామకృష్ణశర్మ, రా॥ 10.15 భక్తిరంజని

హైదరాబాద్ - ఎ

ఉ॥ 7.45 లలిత సంగీతం: వి. సరళ 8.30 చిత్రసీమ 9.00 జయలక్ష్మీ సంతానం: గాత్రం వి. కుప్పుస్వామి: వయోలిన్ అట్లూరి వెంకటేశ్వరరావు: మృదంగం మ॥ 12.30 క్రమదర్శిని- పాల పరిక్రమపై డాక్యుమెంటరీ రూపకం-రచన: ఆర్. భరద్వాజ 2.15 బాల వినోదం 3.00 సంక్షిప్త శబ్ద చిత్రం 5.50 పాపా పద్మనాభ రా॥ 7.30 క్యామలాదేవి 8.00 దారిచూపిన దివ్వెలు: మాడపాటి హనుమంతరావు-ప్రసంగం: ఎం. ఎస్. రాజలింగం 8.15 మీరు కోరిన పాటలు 9.30 రాగం, తానం, పల్లవి-వి. సరస్వతి: వీణ, వి.ఎస్, లక్ష్మీనారాయణ: మృదంగం.

హైదరాబాద్ - బి

ఉ॥ 6.45 సినిమాగానే 9.00 శ్యామలాదేవి మ॥ 2.20 సుగం సంగీత్. సా॥ 5.30 యువవాణి. 8.15 కవిగోష్ఠి (హిందీ) 9.00 సినిమాగానే.

మద్రాస్-ఎ

ఉ॥ 7.00 సంగీతామృతం: తురయూర్ ఎం. రాజగోపాలశర్మ. 7.30 కుంభకోణం రాజమాణిక్యం పిళ్ళై వయోలిన్. 8.45 చిత్రగానం. మ॥ 12.00 ఎస్. రాజేశ్వరి: గాత్రం 1.00 జయలక్ష్మి శేషాద్రి: వీణ. 1.30 చిత్రగానం. 3.35 నాటికి (తమిళం) 4.40 కె. ఆర్. లక్ష్మి. బి. దక్షిణామూర్తి: వయోలిన్, ఎం, ఎస్. కందస్వామి: మృదంగం, ఆర్. ఎస్. కృష్ణమూర్తిరావు: ఘటం. సా॥ 6.45 చిత్రగానం, రా॥ 8.00 రాజలక్ష్మి నరసింహన్: గాత్రం. 10.00 ఎస్. రాజేశ్వరి: గాత్రం. 10.35 జయలక్ష్మి శేషాద్రి: వీణ.

మద్రాస్ - బి

ఉ॥ 8.30 అట విడుపు - సమర్పణ: శ్రీ కృష్ణ బాలానంద సంఘం తిరకాసు— నాటిక. రచన: ఎం. చిట్టిబాబు, పసిపిల్లలు- పరిశుభ్రత, ప్రసంగం: ఆర్. లక్ష్మీకాంతమ్మ. 8.30 కళారంగం, మ॥ 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 తరాని దొక తీరు -నాటిక. రచన: బి. వి. సూర్యారావు, సా॥ 5.30 పాశ్చాత్య సంగీతం. 6.30 టి. కె. వెంకట్రామన్, 7.15 ఇలయ భారతం, రా॥ 10.00 పాశ్చాత్య సంగీతం.

ఒంగోలు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జూన్ 4— ఒంగోలు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్, బాడీబిల్డింగ్ అసోసియేషన్ వార్షికసభ సమావేశంలో మొన్న ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: డాక్టరు గోరంట్ల సుబ్బారావు. ఉపాధ్యక్షులు: శ్రీ చీరాల రామారావు. శ్రీ ఉడుముకూరి హృదీ కేశగుప్త. కార్యదర్శి: శ్రీ గుంటి చంద్రశేఖరరావు. సంయుక్త కార్యదర్శి: శ్రీ యెనిశెట్టి సత్యనారాయణ.

కార్య నిర్వాహక వర్గం సభ్యులు: శ్రీయుతులు అక్కురాతి పేతల్ రంగయ్య, కార్యంపూడి రాజమన్నార్, యార్లగడ్డ దుర్గావర ప్రసాదరావు, గుర్రం వెంకటేశ్వర్లు, చీరాల పొందురంగ ఏకల్ వి. శేషగిరిరావు పింజలి వెంకటేశ్వర్లు, పృథ్వి కోటేశ్వరరావు, పాటిబండ్ల రంగనాయకులు, కంది మళ్ళ వీరయ్య చౌదరి, రాధాకృష్ణరావు.

ఒంగోలు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జూన్ 4— ఒంగోలు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్, బాడీబిల్డింగ్ అసోసియేషన్ వార్షికసభ సమావేశంలో మొన్న ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: డాక్టరు గోరంట్ల సుబ్బారావు. ఉపాధ్యక్షులు: శ్రీ చీరాల రామారావు. శ్రీ ఉడుముకూరి హృదీ కేశగుప్త. కార్యదర్శి: శ్రీ గుంటి చంద్రశేఖరరావు. సంయుక్త కార్యదర్శి: శ్రీ యెనిశెట్టి సత్యనారాయణ.

కార్య నిర్వాహక వర్గం సభ్యులు: శ్రీయుతులు అక్కురాతి పేతల్ రంగయ్య, కార్యంపూడి రాజమన్నార్, యార్లగడ్డ దుర్గావర ప్రసాదరావు, గుర్రం వెంకటేశ్వర్లు, చీరాల పొందురంగ ఏకల్ వి. శేషగిరిరావు పింజలి వెంకటేశ్వర్లు, పృథ్వి కోటేశ్వరరావు, పాటిబండ్ల రంగనాయకులు, కంది మళ్ళ వీరయ్య చౌదరి, రాధాకృష్ణరావు.

పన్నుల భారం తగ్గింది!

బ్యాంకులో డబ్బు దాచుకుంటే—

1. డిపాజిట్లమీద రాబడే వడ్డీ రు. 3,000ల వరకు పన్నులేదు.
2. బ్యాంకులో ఉంచుకొన్న డిపాజిట్లమీద రు. 1,50,000ల వరకు ఆస్తి పన్నులేదు.

మంచి వడ

ఆంధ్ర యూనివర్శిటీ

ప్రాచ్య భాషా పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 4 — ఆంధ్ర యూనివర్శిటీ 1971 మార్చి, ఏప్రిల్ మాసాలలో నిర్వహించిన ప్రాచ్య భాషా పరీక్షలలో, సంగీతం డిప్లమా పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రకటిస్తున్నారు.

విద్యా ప్రవీణ-ప్రిలిమినరీ

పూర్వ పరీక్ష: 117 778 1097 100 01 04 07 08 09 10 11 13 14 656 890

జనరల్ పార్ట్: 115 16 780 1094 95 98 99 124

స్పెషల్ పార్టు: 1112 26 28 657

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షల తర్వాత వెల్లడుతాయి: 378 1105

విద్యాప్రవీణ - ప్రిలిమినరీ ఫైనల్

ఉత్తీర్ణులు: లేరు.

విద్యా ప్రవీణ-ఫైనల్

ఫస్టక్లాస్: లేరు.

సెకండ్ క్లాస్: 2 122 791 1131 33 34.

థర్డ్ క్లాస్: 380 1132 1513-ఎ.

భాషా ప్రవీణ- ప్రిలిమినరీ

పూర్వ పరీక్ష: 3 8 10 16 18 21 22 124 27 28 31 32 40 42 43 46 48 49 53 311 84 85 86 87 88 91 93 96 99 410 11 16 20 722 28 30 32 33 94 95 96 887 89 90 92 93 947 50 51 55 57 58 59 60 62 66 69 71.

1142 44 45 50 56 59 61 63 66 03-ఎ 69 73 77 78 79 80 82 83 85 86 88 92 514 16 23 24 28 31 32 33 661 63 64 68 70 71 72 73 74 75 81 902 05 10 11 14 16 24.

మోడరన్ ఇండియన్ లాంగ్వేజి:

4 5 11 14 19 25 26 123 45 47 50 51 52 54 59 63 309 10 13 19 20 23 31 33 89 95 97 98 400 01 02 03 04 06 08 09 14 15 18 19 22 23 24 29 34 35 724 27 28 29 31 34 36 37 38 39 800 88 91 945 46 48 54 63 64 65 66 67 70 75 1141 43 46 47 48 55 57 58 62 67 72 74 76 87 89 94 97 98 209 11 14 16 485 515 22 25 34 41 666 77 82 89 903 06 07 08 09 12 18 19 20 22 27 37 45 47 48 53 54-ఎ.

సంస్కృతం:

1ఎ 137 457 59 69 725 952 72 78 1168 70 70-ఎ 224 25 26 30 35 490 542 662 78 79 926 55 64 69.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షల తర్వాత ప్రకటిస్తారు:- 308 32 90 92 94 795 1217 21 22 890 98 930 42.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షలు విలువేశారు:- 329 1695.

భాషా ప్రవీణ-ఫైనల్

ఫస్టుక్లాస్: లేరు

సెకండ్ క్లాస్: 184 475 76 78 85 89 831 34 983 87 93 98 1259 92 95 98 709 32 40 46 986 89

థర్డ్‌క్లాస్: 62 66 177 80 82 86 472 73 81 82 83 88 92 94 97 99 501 823-900 89 91 92 99 1000 03 04 240 42 43 46 49 50 56 62 65 67 71 75 77 94 552-61 706 08 14 22-27 29 31 33 35 37 38 39 984 85 91.

మోడరన్ ఇండియన్ లాంగ్వేజి -43 60 65 68 178 79 81 337 471 74 80 84 87 95 500 07 832 98 99 984 88 90.

1008 248 51 74 88 93 96 300 01 01-ఎ 11 23 555 58 63 67 72 73 700 02 11 12 28 34 36 48 50 983 87 88 94 95.

సంస్కృతం: 48 50 52 54 56 75 79 185 477 79 93 503 05 838 985 97 1001 05 241 45 47 53 54 57 58 60 60-ఎ 63 64 68 70 312 43 565 66 68 71 703 05 07 13 15 18 19 21 23 24 25 30 982 2015 17

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షలను తర్వాత ప్రకటిస్తారు:

72 1266 1981

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షలను విలువేశారు.

436 1007 1008

భాషాప్రవీణ కోర్సు అక్కివన్ పెన్టి:- 82 83 92 94 98 104 05 12 13 99 200 05 08 11 14 16 17 19 21 23 24 27 28 31 33 43 47 49 50 52 53 55 56 60 63 64 65 66 77 78 82 84 85 86 87 94 95 96 342 45 46 47 49 52 53 54 55 58 62 63 65 68 71 524 26 27 28 31 34 35 38 37 40 41 43 44 46 48 49 51 54 55 57 59 62 64 65 68 69 70 71 72 73 74 75 76 77 78 79 83 84 85 87 89 90 96 99 600 04 05 06 10 11 13 15 17 19 20 23 25 26 28 29 31 32 37 38 39 40 42 45 47 48 50 55 56 57 59 62 91 96 701 05 14 18 46 47 49 51 52 58 59 61 65 66 69 73 74 76 77 841 42 43 45 46 47 50 55 56 74 76 80 81-ఎ 903 07 09 10 11 14 16 20 22 23 24 28 29 30 32 34 35 39 40 42 1012 13 16 19 20 21 23 24 25 26 28 30 31 32 33 36 37 39 45 53 54 55 58 61 62 63 65 67 69 70 75 78 79 80 81 83 84 86 91 92 93 344 45 47 49 51 52 55 57 60 64 66 68 69 73 76 77 79 83 84 92 97 404 06 07 10 18 24 26 35 37 41 42 50 54 57 59 64 66 68 72 75 504 05 77 79 80 82 86 91 92 93 94 97 98 600 01 02 03 05 10 11 12 13 15 17 18 19 21 22 24 26 27 28 29 32 33 35 నుంచి 44 47 48 50 52 55 759 65 69 71 74 80 82 85 87 92 98 99 803 04 05 09 11 14 నుంచి 20 22 23 24 26 నుంచి 30 32 35 నుంచి 38 40 నుంచి 43 45 47 48 50 51 63 70 86 2013 20 21 24 28 31 34 36 38 48 56 63 66 69 73 77 78 91 102 09 11 19 23 25 27 29 30 34 35

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల పరీక్షలను తర్వాత ప్రకటిస్తారు: 882 1015 17 35 47 48 59 465 880 2128

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల పరీక్షలను విలువేశారు: 760 1403 2092

ఓరియంటల్ లెర్నింగ్‌లో ప్రొఫిషెన్సీ సర్టిఫికెట్: థర్డ్‌క్లాస్: 301 2141

మ్యూజికల్ డిప్లొమా:

ఉత్తీర్ణులు: 1 2 4 5 7 11 14 15 16 17 19 21 22 23 24 25 26

ఈ దిగువ నెంబర్లు గల వారి పరీక్షలను తర్వాత ప్రకటిస్తారు: 12 29

నానాటికీ పెరుగుతున్న యాత్రికుల సౌకర్యార్థం ప్రభుత్వ అతిథిగృహం ప్రక్కన ఆధునిక సౌకర్యాలతో పడకొండు అంతస్తుల భవనాన్ని నిర్మించదలచినట్టు కొచ్చిన్ వార్త.

ఢిల్లీలో అఖిల భారత లఘుపరిశ్రమల ప్రదర్శనను తిలకిస్తున్న ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్

రష్యాతో ప్రత్తి కొనుగోలు ఒప్పందం

రాజ్యసభలో మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 4 — 20 వేల టన్నుల ముడిప్రత్తిని వస్త్రాలు, నూలుగా మార్చేందుకు రష్యాతో చేసుకొన్న ఒప్పందాన్ని రాజ్యసభ విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా నిన్న సమర్థించారు.

ఈ ఒప్పందం వివరాలను గురించి సంప్రతింపులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

శ్రీ ఎం.కె మెహతా అడిగిన ప్రశ్నకు శ్రీ మిశ్రా జవాబుచెబుతూ, ముడిప్రత్తి ఇతరత్రా వస్త్రాలు, నూలు రూపంలో మార్చి ప్రాతిపదిక నిహేతుకమైనదని అన్నారు.

మాస్కో-కయిరో ఒప్పందంపై నిక్సన్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 4 — ఇటీవల సోవియెట్ యూనియన్ ఈజిప్టుతో కుదుర్చుకొన్న ఒప్పందం మాస్కో-కయిరోకు కొత్త అయుధాలు సమకూర్చేయడానికే అయితే, అది పశ్చిమాసియాలో శాంతికి విఘాతం కలిగిస్తుందని అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ మున్న పత్రికలవారితో మాట్లాడుతూ హెచ్చరించారు.

"ఒప్పందం లక్ష్యం అదికాదనే అశిస్తున్నాను"అని ఆయన అన్నారు.

నిరాటంకంగా మారినర్ -9 అంగారక యాత్ర

కేప్‌కెనెడీ జూన్ 4 — అమెరికా ప్రయోగించిన మారినర్-9 నిరాటంకంగా ప్రయాణం చేస్తున్నట్టు వచ్చే దేనాలోని జెట్ ప్రొపల్షన్ లేబరేటరీ అధికారులు తెలియజేశారు.

మారినర్‌కంటె ముందు రెండు రష్యన్ రోదసీ నౌకలు అంగారక గ్రహం దిశగా పయనిస్తున్నాయి.

అమెరికన్ రోదసీ నౌక శుక్రవారం నాడు మార్గమధ్యంలో గమనాన్ని మార్చుకొనడానికి చేసే ప్రయత్నం విజయవంతమైతే, అనుకొన్న దానికంటె ఒకరోజు ముందుగానే నవంబర్ 13 వ తేదీన అంగారక గ్రహాన్ని చేరగలదని వచ్చేనాలో శాస్త్రవేత్తలు మాచించారు.

క్రిందటి అదివారం బయలుదేరిన మారినర్-9 రోదసీ నౌక ఒక్కొక్కటి అయిదు టన్నుల బరువుగల రెండు రష్యన్ రోదసీ నౌకలతో పాటు ఒకేసారి అంగారక గ్రహాన్ని చేరగలదని విశ్వసిస్తున్నారు.

లోకసభలో కమ్యూనిస్టు వర్గం ఉప నాయకుడు శ్రీ కళ్యాణసుందరం కొత్త బడ్జెట్టులో నిత్యావసర వస్తువులపై పన్నులు వేయడానికి తలపెట్టిన ప్రతిపాదనలను ఉప సంహరించుకొనాలని ప్రధానిని కోరినట్టు మద్రాసు వార్త.

హైదరాబాద్ టెలిఫోన్స్ జట్టు పరాజయం

నిజాం గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలలో శిక్షు రెజిమెంటల్ సెంటర్ విజయం

హైదరాబాద్, జూన్ 4 —

నిజాం గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో నిన్న జరిగిన మ్యాచిలో సిఖ్ రెజిమెంటల్ సెంటర్ జట్టు, హైదరాబాద్ టెలిఫోన్స్ జట్టును ఒకేఒక గోలు తేడాతో ఓడించింది

ఉభయ జట్ల మధ్య పోటీ మిక్కిలి తీవ్రస్థాయిలో జరిగింది. టెలిఫోన్స్ జట్టు ఏమాత్రం తీసిపోనివిధంగా ప్రతిభావంతంగా ఆడారు. కాని శిఖ్ రెజిమెంటల్ సెంటర్ జట్టు మొదటి, అర్ధభాగంలోనే సాధించిన ఆధిక్యతను కాపాడుకొని విజయం పొందారు

మొదటి 20 నిమిషాలలో టెలిఫోన్స్ జట్టు మిక్కిలి చొరవతో ఆడి పలు సార్లు రెజిమెంటల్ సెంటర్ జట్టును ఇబ్బందిపెట్టారు.

అయితే తరువాత రెజిమెంటల్ జట్టు క్రమంగా పుంజుకొని ఆట అర్ధభాగం పూర్తి అయేలోగానే ఆధిక్యత సంపాదించారు.

రెజిమెంటల్ జట్టుకు అమర్‌జిత్‌సింగ్ గోలు చేశారు.

చదరంగం పోటీలు

జైపూర్, జూన్ 4 —

ఇక్కడ జరుగుతున్న జాతీయ చదరంగం పోటీలలో ఆంధ్ర పేయర్ ఆబిద్ అల్వీ "బి" విభాగంలో తొమ్మిదవ రౌండ్ మ్యాచ్‌లో డ్రాపై విజయం సాధించారు.

అల్వీ మరొక ఆంధ్ర ప్లేయర్ హసన్ హెచ్. ఎన్. మాంగ్లిక్‌తో సమానంగా అధిక్యత సంపాదించారు.

ఫ్రెంచ్ అంతర్జాతీయుల లాన్ టెన్నిస్ పోటీలు

పారిస్, జూన్ 4 — ఫ్రెంచ్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో అమెరికాకు చెందిన ఫ్రాంక్ ప్రొఫెసింగ్ పురుషుల సింగిల్స్ మ్యాచిలో ఆర్థర్ ఎష్‌ను ఓడించారు.

స్కోరు 6-4. 4-6 6 3. 3-6. 3-6.

పాక్ యువ క్రికెటర్ ప్రతిభ

బర్మింగ్‌హామ్, జూన్ 4 — పాకిస్తాన్‌కు చెందిన యువకుడు జహీర్ అబ్బాస్, తన మొదటి టెస్టు మ్యాచిలోనే సెంటరీచేసి క్రికెట్ చరిత్రలో ఒక రికార్డు సృష్టించాడు.

ఇక్కడ ప్రారంభమైన మొదటి టెస్టు మ్యాచిలో పాకిస్తాన్ జట్టులోని జహీర్ 159

చీరాలలో బ్యాడ్మింటన్ పోటీలు

చీరాల, జూన్ 4 — శ్రీ వడ్డి పుల్లయ్య వాయుడు మెమోరియల్ అఖిల భారత బాడ్మింటన్ పోటీలు రెండవ తేదీ నుంచి ఇక్కడ జరుగుతున్నాయి.

నిన్నటితో ముగిసిన జూనియర్ ఫైనల్స్‌లో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు ఆర్. టి. ఆర్. సి. వారు విన్నర్సు. హైదరాబాద్ బిజిలీ హైస్కూల్ రన్నర్సుగా వచ్చారు.

టీగ్ విభాగంలో సీనియర్స్ పోటీలు, ప్రఖ్యాత క్రీడాకారుల మధ్య జరుగుతున్నాయి

ఆరవ తేదీన ఫైనల్సు. బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది.

ఈ సందర్భంగా సుప్రసిద్ధ క్రీడాకారులు శ్రీ పి. పుల్లయ్య గారు, శ్రీ రాజారావుగారు సన్మానిస్తారు.

దిగుమతి అయిన అల్యూమినియం ధర

న్యూఢిల్లీ, జూన్ 4 — దిగుమతిచేయబడిన అల్యూమినియం ధరను నిర్ణయించారు. లోహాల వ్యాపార సంస్థ పెద్దగా పెంచబోదని ఉక్కు, గనుల శాఖ సేట్ మంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ శ్రీ డి. డి. దేశాయికి హామీ నిచ్చారు.

లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ వాడకందార్లకు న్యాయంగా అల్యూమినియం లభించేట్టు చూడగలమని ఆయన చెప్పారు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.